సమావేశము - VI
వాల్యూము - III
నెం. 3

వెల : రూ. 13-00
3 జనవరి, 2017
మంగళవారం,
(శక సం. 1938,
పుష్య - 13)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం : | ... | 15 |
| | 1. ప్రత్యేక ప్రస్తావనలు | | |
| III. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ... | 16 |
| IV. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు | ... | 16 |
| V. | లఘు చర్చ : | ... | 16 |
| | తెలంగాణ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధిపై చర్చ (కొనసాగింపు). | | |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము - పదమూడవ రోజు)

## మంగళవారం, జనవరి 3, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: సభకి నమస్కారం. రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి, గౌరవ సభ్యులకి మరియు అధికారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సభ్యులందరు ఇచ్చేటుంటి సూచనలు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేయాలని చెప్పి ఆకాంక్షిస్తున్నాను. సూర్యుడు ఉదయం నుండి సాయంత్రం వరకు వెలుగునిస్తాడు. కానీ, ఈ హౌస్‌లో మీరిచ్చే సూచనలు, సలహాలు ద్వారా తీసుకునే నిర్ణయాలు తెలంగాణ ప్రజలకు తరతరాలుగా వెలుగునిచ్చే విధంగా ఉండాలని కోరుకుంటున్నాను.

### I. ప్రశ్నోత్తరాలు

### మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ ఉపకారవేతన పథకం

ప్రశ్న నెం.1558(45)

సర్వశ్రీ, సంకూరి రాజు, కర్నె ప్రభాకర్, నారదాసు లక్ష్మణ్‌రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన అటవీ & వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో బి.సి. విద్యార్థుల కోసం నైవాసిక పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

(ఆ) విదేశాలలో ఉన్నత విద్య కోసం పేద బి.సి. విద్యార్థులకు ఆర్థిక సహాయం సమకూర్చడానికి మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ స్కాలర్‌షిప్ (నిధి) పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌ.న అటవీ & వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) ప్రభుత్వం 10-10-2016 తేదీగల బిసి సంక్షేమ (బి) శాఖ, జిఓఎంఎస్ నెం.23 2016-17 సంవత్సరం నుండి ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల లబ్ధి కోసం "మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి" అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం ప్రధాన లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. మహాత్మా జ్యోతిభా పూలే బిసి విదేశీ విద్యా నిధిని మొదట ప్రతీ సంవత్సరం 300 మంది బిసి విద్యార్థులకు మంజూరు చేయడమవుతుంది.

2. ఆదాయ ప్రమాణాలు : గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000/-లు, పట్టణ ప్రాంతాలలో రూ.2,00,000/-ల కంటే తక్కువ కుటుంబ ఆదాయం కలిగి ఉన్న బిసి విద్యార్థులు.

3. ప్రకటన సంవత్సరం జూలై 1 నాటికి పథకం క్రింద గరిష్ట వయస్సు 30 సంవత్సరాలు మించకుండా ఉండాలి.

4. పిజి కోర్సు అర్హత : ఫౌండేషన్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలో 60 శాతం మార్కులు లేదా తత్సమాన గ్రేడు.

5. తల్లిదండ్రులు/గార్డియన్‌ల పిల్లలలో ఒకరికి మాత్రమే అర్హత ఉంటుంది. ఆ మేరకు అభ్యర్థి నుండి స్వీయ-ధృవీకరణ అవసరమవుతుంది.

6. అర్హత కలిగిన దేశాలు - యుఎస్ఎ, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్.

7. తప్పనిసరి ఆవశ్యకతలు.

● అతడు/ఆమె చెల్లుబాటయ్యే టోఫెల్/ఐఇఎల్‌టిఎస్ & జిఆర్ఇ/జిమాట్ కలిగి ఉండాలి.

● అతడు/ఆమె గుర్తింపు పొందిన విదేశీ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలి.

● అతడు/ఆమె చెల్లుబాటయ్యే పాస్‌పోర్ట్ కలిగి ఉండాలి.

● అభ్యర్థి గుర్తింపు పొందిన విదేశీ విశ్వవిద్యాలయం/సంస్థలో ప్రవేశం పొందేందుకు అతడు/ఆమె ప్రయత్నం చేయాలి.

● ఎంపికను తెలియజేసిన ఒక సంవత్సరం లోపల సంబంధిత విశ్వవిద్యాలయంలో ఎంపికైన విద్యార్థి చేరాలి.

● స్కాలర్‌షిప్పు మంజూరైన విద్యా కోర్సును అభ్యర్థి మార్చకూడదు.

శ్రీ పూల రవీందర్ ః (ఉపాధ్యాయ నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం, నల్గొండ) అధ్యక్షా, గౌరవ అధ్యక్షుల వారికి, గౌరవ మంత్రివర్యులకు, గౌరవ సభ్యులకి మరియు అధికారులకి మొట్టమొదట నూతన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతి నియోజకవర్గానికి ఒక బిసి పాఠశాల ఏర్పాటుకి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం. వచ్చే సంవత్సరంలో "మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి" క్రింద ఎంతమందికి అవకాశం కల్పిస్తున్నామనేది తెలియజేయాలని తమరిద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

SRI MD. ALI SHABBIR: (Assembly Constituency)

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): شکریہ چیئرمین صاحب! میں نئے سال کی آپ کو اور آپ کے ساتھ
ایوان کے تمام ممبروں کو مبارکباد دیتا ہوں۔

నియోజకవర్గానికి ఒక బిసి రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని అంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండేవి? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్ని మంజూరు చేశారనేది తెలపాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బిసి రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారు? అందులో ఎంతమంది విద్యార్థులు చేరే అవకాశం ఉందనేది తెలియజేయాలని తమరి ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః (స్థానిక సంస్థలు – కరీంనగర్) అధ్యక్షా, కరీంనగర్‌లో బిసి స్టడీ సర్కిల్ పది సంవత్సరాల నుండి ప్రైవేటు భవనంలో నడుస్తున్నది. దానికి ప్రభుత్వం కూడా భూమి కేటాయించి 2011లో భూమి పూజ కూడా చేయడం జరిగినప్పటికీ, నిధుల లోపం వల్ల ఇప్పటికీ భవన నిర్మాణం పూర్తి కాలేదు. కాబట్టి, తొందరలోనే ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న ః అధ్యక్షా, విదేశీ విద్య నిధితోపాటు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్రం మొత్తం మీద 119 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కొరకు గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం. వీటన్నింటినీ వచ్చే అకాడమిక్ నుండి ఖచ్చితంగా ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. విదేశీ విద్యా నిధి క్రింద దాదాపు 300మందికి విద్యానిధి ఇవ్వాలని దాదాపు రూ.60కోట్ల బడ్జెట్‌ను కేటాయించుకోవడం జరిగింది. గతంలో ఉన్నటువంటి 16 రెసిడెన్షియల్ పాఠశాలలను పోయిన సంవత్సరమే జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది.

గతంలో ఒక్క రంగారెడ్డి జిల్లాకి తప్ప, మిగతా ఏ జిల్లాలో కూడా బిసి స్టడీ సర్కిళ్లకు ప్రభుత్వ భవనాలు లేవు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పాత జిల్లాలుగా ఉన్నటువంటి తొమ్మిది జిల్లాల్లో ఒక్కొక్క భవనాన్ని రూ.3కోట్లతో నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది.

## నిజామాబాద్ జిల్లాలో పర్యాటక అభివృద్ధి

ప్రశ్న నెం.1467(9)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన గిరిజన సంక్షేమం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) నిజామాబాదు జిల్లాలోని పురాతన దేవాలయాలతో పాటు శ్రీరాంసాగర్, నిజాంసాగర్, రాముడుగు ప్రాజెక్టు ప్రదేశాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధిపరచే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

(ఆ) అయితే, ఈ విషయంలో ప్రారంభించిన చర్యలేమిటి?

గౌ.న గిరిజన సంక్షేమం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ ఎ. చందూలాల్):– (అ) అవునండీ.

(ఆ) 4-12-2006 తేదీగల వైటి & సి (టి) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.1093 ద్వారా ప్రభుత్వం 2006-07 సంవత్సరంలో రూ.37.50 లక్షల మొత్తాన్ని మంజూరు చేసి, సదరు మొత్తాన్ని పోచంపాడు వద్ద పర్యాటక మౌలిక సదుపాయ సౌకర్యాల నిమిత్తం నిజామాబాద్ జిల్లా కలెక్టరుకు విడుదల చేసింది. సాగునీటి శాఖ రూ.5.39 కోట్ల అంచనా

వ్యయంతో సెంట్రల్ లైటింగ్‌తో పాటు రెండు వరసల రహదారిని, 14.00 ఎకరాల విస్తీర్ణంలో నెక్లెస్ పార్కును అభివృద్ధి చేసింది.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా పర్యాటక రంగంలో చాలా వెనుకబడి పోయింది. ప్రతిష్ఠాత్మకమైన సరస్వతీ అమ్మవారు కొలువై ఉన్నటువంటి బాసరకి నిజామాబాద్ మీదుగానే వెళుతుంటారు. నిజామాబాద్ జిల్లాలో రెండు ఖిలా రామాలయాలున్నాయి. నిజాంసాగర్‌లో గానీ, శ్రీరాం సాగర్‌లో గానీ పర్యాటక ప్రాంతం అభివృద్ధి చేసే కార్యక్రమంలో కొంత ముందున్నప్పటికీ అక్కడున్నటువంటి చైన్ సిస్టమ్‌లో పర్యాటకులు ఎవరైతే నిజామాబాద్ జిల్లా మీదుగా వస్తున్నటువంటి దారిలో ఒకటి పురాతనమైన రామడుగు ప్రాజెక్టు ఉంది. అందులో దాదాపు 1 టిఎంసి నీరు నిలువ ఉంటుంది. ఆ ప్రాజెక్టు ఆవరణలో 10 ఎకరాల స్థలంలో శిథిలావస్థలో ఉన్నటువంటి క్వార్టర్లను తొలగిస్తే మంచి పర్యాటక కేంద్రంగా మార్చవచ్చు.

ఆ ప్రాజెక్టు మారుమూల ప్రాంతంలో ఉంటుంది. ఆ ప్రాజెక్టు ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా మారుస్తే అక్కడున్నటువంటి ప్రజానీకానికి కొంత ఉపాధిని కూడా కల్పించినట్లు అవుతుందని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను. నిజాంసాగర్ మరియు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులతోపాటు నిజామాబాద్ ఖిలా రామాలయాన్ని గానీ, డిచ్‌పల్లి ఖిలా రామాలయాన్ని మరియు రామడుగు ప్రాజెక్టులకు కొంత నిధులు వెచ్చించి పర్యాటక రంగ అభివృద్ధి ప్రాంతంగా మార్చాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు ః (నామినేటెడ్) అధ్యక్షా, నిజాంసాగర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా నిజాం ప్రభుత్వం ఉన్నప్పుడు కౌలాస్‌నాలా ప్రాంతం తెలంగాణ ప్రాంతానికి, మహారాష్ట్ర ప్రాంతానికి మధ్యన రెవెన్యూ డిస్ట్రిక్ట్‌గా ఉండేది. కాబట్టి, కౌలాస్‌నాలా మరియు అలీసాగర్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ ః అధ్యక్షా, భవిష్యత్తులో పర్యాటక రంగం చాలా, చాలా ముఖ్యమైనది కాబోతుంది. హైదరాబాద్ నుండి మెదక్ చర్చి వరకు, మెదక్ చర్చి నుండి పోచారం డ్యాం వరకు, పోచారం డ్యాం నుండి నిజాంసాగర్ వరకు పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలనేది 2006-07లో ఒక ప్రతిపాదన పెట్టాం. అలాగే హైదరాబాద్ నుండి దోమకొండ వరకు, దోమకొండ నుండి డిచ్‌పల్లి వరకు, డిచ్‌పల్లి నుండి శ్రీరాంసాగర్ వరకు పర్యాటక అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉండింది.

కాబట్టి, ఈ విషయంలో సాగునీటి శాఖ మరియు పర్యాటక శాఖ రెండు శాఖల మంత్రివర్యులు చర్చించుకొని నేను చెప్పినటువంటి ప్రాంతాలన్ని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. శ్రీలంక, మాల్దీవుల దేశాల్లో పర్యాటక నిధులే ఎక్కువగా ఉంటాయి.

శ్రీ ఫారూక్ హుసేన్ ః (నామినేటెడ్) అధ్యక్షా, సిద్ధిపేట జిల్లాకు చెందిన అన్నాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సరస్వతీ ఆలయం ఉంది. అక్కడ పచ్చటి బయళ్లతో చాలా చక్కటి వాతావరణం ఉంటుంది. కాబట్టి, అన్నాసాగర్ ప్రాంతాన్ని మరియు శనిగారం చెరువు ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను. దానిద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం కూడా పెరుగుతుందని తెలియజేస్తున్నాను.

**10.20 ఉ.** శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, సిద్ధిపేట జిల్లాలో కోహెడ మండలంలో సింగరాయ ప్రాజెక్టును గతంలో టూరిజం కార్పోరేషన్ అధ్యక్షులు సందర్శించారు. వర్షాల కారణంగా ఆ ప్రాంతం అంతా ప్రకృతి సౌందర్యంతో నిండి ఉంది. సిద్ధిపేట మహానగరానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ అజ్మీర్ చందూలాల్ః అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి పరచడానికి రాష్ట్రప్రభుత్వం ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేసింది. ఇప్పటికే శ్రీరాం సాగర్, నిజాం సాగర్ ప్రాజెక్టుల వద్ద పనులను ప్రారంభించడం జరిగింది. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు 7వ నంబరు జాతీయ రహదారిని అభివృద్ధి చేయడం జరిగింది. 7మీటర్ల వెడల్పుతో 5 కిలోమీటర్ల రోడ్డును సుందరీకరణ చేయడం జరిగింది. బోట్ల కోసం రెండు జట్టీలను ఏర్పాటు చేయడం జరిగింది. పర్యాటక వసతులను కల్పించడానికి రాష్ట్రం ఏర్పాట్లు చేస్తుంది. నిజాంసాగర్‌లో బోట్ల కొరకు రెండు జట్టీలను, సోలార్ లైట్లను నిర్మించి వాటితోపాటు పర్యాటక వసతులను కూడా కల్పించడం జరిగింది. నిజాం ప్రాజెక్టును సుందరీకరణ చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని దర్పణపల్లి మండలంలో రామడుగు ప్రాజెక్టు వద్ద టూరిజం ప్రాజెక్టు చేపట్టాలనే ప్రతిపాదన ఇప్పటివరకు రాలేదు. అయితే సభ్యులు శ్రీ గంగాధర్ గౌడ్ గారు చేసిన ప్రతిపాదన మేరకు రామడుగు ప్రాజెక్టు వద్ద టూరిజంను డెవలప్ చేయడానికి గల సాధ్యాసాధ్యాలను పరిశీలించవలసిందిగా సంబంధిత అధికారులకు

ఆదేశించడం జరిగింది. ఇందుకు సంబంధిత నివేదిక అందిన వెంటనే నిధుల లభ్యతను బట్టి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుంది. నిజామాబాద్ జిల్లా టూరిజం సర్క్యూట్‌ను రూపొందించవలసిందిగా ప్రభుత్వం భావిస్తున్నది. అవసరమైతే ఈ సర్క్యూట్‌లో చేర్చే అంశాలను పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రామడుగు ప్రాజెక్టు ఒక టిఎంసి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడానికి పరిశీలనలో ఉంది. నిజామాబాద్ జిల్లాలోని నిజాం సాగర్ ప్రాజెక్టును ఖిలాష్ పూర్ జిల్లా టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేయుటకు పరిశీలించబడును. అలీ సాగర్‌ను నాలుగు నెలల్లో అభివృద్ధి చేయబడును. బోటు నిర్మాణం కూడా పూర్తి చేయబడును. షబ్బీర్ అలీగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా నిజామాబాద్ జిల్లాలోని నిజాం సాగర్‌ను సర్క్యూట్‌గా ప్రజెంట్ చేయబడును. అదేవిధంగా గౌరవ సభ్యులు చాలామంది బోటు విషయం అడుగుతున్నారు, సదరు విషయంలో కలెక్టర్ వద్ద నుండి కొన్ని నిధులు, మా వద్ద నుండి కొన్ని నిధులతో బోట్లు వేయడానికి వీలవుతుంది. ప్రైవేటు వ్యక్తులకు బోట్లను నడిపే పనిని అప్పగిస్తే నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గుతుందనే ఆలోచనలో ఉన్నాం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం అసంతృప్తిగా ఉంది. అసలు నేను చెప్పింది నిజాంసాగర్ గురించి మెదక్ చర్చి చాలా పురాతనమైన చర్చి, దానితో సహా మన పోచారం డ్యాం, నిజాంసాగర్ ప్రాజెక్టును మీ డిపార్టుమెంట్ వారు పరిశీలించారు. టూరిజంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి నిజామాబాద్ జిల్లాకు చెందిన వారందరూ సభ జరిగే సమయంలో ఇక్కడే ఉంటున్నారు కాబట్టి, ఈ సమయంలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి మాకున్న సందేహాలు నివృత్తి చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అజ్మీర్ చందూలాల్: అధ్యక్షా, శాసనసభ జరిగే సమయంలోనే సభ్యులందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి దానికి సంబంధించిన అంశాలన్నీ పరిశీలన చేయబడును.

## వృద్ధాప్య మరియు వితంతువుల పింఛన్లు చెల్లింపు

ప్రశ్న నెం. 1426 (48)

సర్వశ్రీ/శ్రీమతి ఆకుల లలిత, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం. రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎం.ఎల్.సిలు:- గౌరవనీయులైన పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) వయోవృద్ధులు, శారీరక వికలాంగులు, వితంతువులు, ఇతరులు వంటి అనేకమంది లబ్ధిదారులు క్రమం తప్పకుండా పింఛనులను పొందలేకపోతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, దానికి గల కారణాలేమిటి?

(ఇ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి?

గౌ.న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) లేదండీ. ఆసరా పథకం క్రింద పింఛనుదారులందరూ క్రమం తప్పకుండా ప్రతీనెలా పింఛన్లు పొందుతున్నారు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఆసరా పింఛన్లు ఎప్పుడూ ప్రతీ నెల 5వ తేదీన అందించడం జరిగేది. కానీ ఇప్పుడు ఆ తేదీకి అందడం లేదు. ముసలివాళ్ళు, వికలాంగులు బ్యాంకుల చుట్టూ పింఛన్ల కోసం తిరుగుతున్నారు. అలా తిరిగే అవసరం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ఎలా అయితే 1వ తేదీన జీతం వస్తుందో అదే విధంగా వారికి కూడా కచ్చితమైన తేదీన వారి అకౌంట్లలో జమ అయ్యే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను.

రెండవ అంశం ఏమిటంటే గతంలో పింఛను రూ.200/- ఇచ్చేవారు దానిని రూ.1,000/-కి పెంచారు. అందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయ్యింది. ఈ పథకం ప్రారంభించినప్పుడు 58సంవత్సరాలు ఉన్న వారికి ఇప్పుడు 60 సంవత్సరాల వయసు వచ్చింది. అటువంటి వారికి కూడా ఫించను అందేలా చూడాలని, అదే విధంగా 40శాతం అంగవైకల్యం ఉన్నవారికి కూడా వికలాంగుల పింఛను ఇవ్వాలని కోర్టు ఆదేశించింది, వారి వైకల్యం నిర్ధారించే మెడికల్ క్యాంపులు సరిగ్గా నిర్వహించడం లేదు, చాలా అవకతవకలు జరిగి వాస్తవ అర్హత ఉన్నవారికి కాకుండా, కొంతమంది పైరవీలు చేసుకుని ఏజెంట్ల ద్వారా తీసుకుంటున్నారు. సదరు అంశం కూడా పరిశీలించాలని కోరుతున్నాను. ఆ క్యాంపులు నిర్వహించే చోట విజిలెన్స్ అథారిటీస్‌ని వేరే జిల్లాల నుండి నియమించి నిఘా పెట్టి వాస్తవంగా అర్హులు అయిన వారికి అందుతున్నాయా, లేదా చూడాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. మూడవ అంశం ఏమిటంటే పింఛన్లు సమయానికి వచ్చే విధంగా చూడాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : (స్థానిక సంస్థలు – మెదక్) అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి మీ ద్వారా చెప్పదలచుకున్నది ఏమంటే చాలా వరకు సమస్యలు పరిష్కారం అయ్యాయి కాని ఇంకా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అప్పట్లో సర్వేలు జరిగినప్పుడు, ఆధార్ కార్డులు తీసుకునేటప్పుడు కొంతమంది వృద్ధులు తమ వయస్సు సరిగ్గా చెప్పలేకపోవడం వలన ఇప్పుడు వారికి పింఛన్లు అందడం లేదు. సంగారెడ్డి జిల్లాలో ఆ లోటు ఎక్కువగా కనిపిస్తున్నది. నేను మీద్వారా కోరేది ఏమంటే పీ.డీ. లకు మరొక్క సారి ఆదేశాలు జారీ చేసి సర్వే చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పురాణం సతీష్‌కుమార్: (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) అధ్యక్షా, గ్రామాలలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు ఇస్తున్నారు, కానీ భర్తలు వదిలేసిన మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి కూడా పింఛన్లు ఇచ్చే పథకాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందా? అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఈ ఆసరా పింఛన్ల పథకం గొప్ప కార్యక్రమం. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు ప్రారంభించారు. రాష్ట్రంలో దాదాపుగా 35 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాము. గతంలో 2004-05వ సంవత్సరంలో పింఛను రూ.75/-ఉండేది, అదేవిధంగా 2005-06వ సంతవ్సరంలో రూ.100/-ఉండేది, తరువాత రూ.200/-పింఛను ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణా రాష్ట్రం సాధించుకున్న సందర్భంలో నీళ్లు, నిధులు, నియామకాలతోపాటుగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఆత్మగౌరవంతో బ్రతకాలని సంవత్సరానికి దాదాపు రూ.4,729.86 కోట్లను, అంటే ఒక రాష్ట్రప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.25000 కోట్లను ఖర్చు పెడుతోంది. ఇది సాధారణమైన విషయం కాదు, రాష్ట్రంలో ఉండే లక్షలాది మంది పేద ప్రజలకు ఈ పథకం భరోసాను కల్పిస్తున్నది.

గౌరవ ప్రతిపక్ష నాయకులు సమయానికి పింఛను అందడం లేదు, ఆలస్యం అవుతుందని అన్నారు. గతంలో గ్రామాలలో పింఛను ఎప్పుడు వచ్చేదో, ఎవరు ఇచ్చేదో తెలియక అన్యాక్రాంతం అయ్యేది. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి గారి హయాంలో గడచిన ఆరు మాసాలలో జూన్ 2016కు సంబంధించిన పింఛను జూలై 5వ తేదీన ఇవ్వడం జరిగింది. పంపిణీ చేసే నగదును బ్యాంకులు, పోస్టాఫీసులలో జమ చేయడం జరిగింది. జూలై మాసానిది ఆగస్టు 10వ తేదీన బ్యాంకులలో జమ చేయడం జరిగింది. ఆగస్టుకు సంబంధించి సెప్టెంబరు 19వ తేదీన, సెప్టెంబరుకు సంబంధించి అక్టోబరు 14వ తేదీన, అక్టోబరుకు సంబంధించి నవంబరు 10వ తేదీన, నవంబరుకు సంబంధించి డిసెంబరు 9వ తేదీన బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఇవన్నీకూడా బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా ఇవ్వడం జరిగింది. ఇవేకాకుండా గౌరవ సభ్యులు భూపాల్‌రెడ్డిగారు, సతీష్ కుమార్‌గారు ప్రస్తావించిన అంశం.... ప్రస్తుతం 60సంవత్సరాలు పూర్తయిన వారికి కూడా పింఛను మంజూరు చేయాలని అడిగారు, 2016వ సంతవ్సరం నుండి తీసుకుంటే ప్రతీ నెల కొత్త వారికి అంటే 60 సంవత్సరాలు వయసు వచ్చినవాళ్లు కావచ్చు, అలాగే అంగవైకల్యం ఉన్న వారు సదరమ్ క్యాంప్‌లో 5మంది డాక్టర్లచే సర్టిఫై చేయబడతారు, కొత్తగా వితంతువులు అయిన వారికి ప్రతీ మాసం జనవరిలో 30,824 మందికి ఫిబ్రవరిలో 15,575 మందికి, మార్చిలో 17,648 మందికి, ఏప్రిల్‌లో 17,648 మందికి, సెప్టెంబర్‌లో 12,790 మందికి, అక్టోబర్‌లో 4000 మందికి ఈ విధంగా అర్హత ఉన్న కొత్త వారికి కూడా 2016 సంవత్సరంలో 1,64,317 మందికి పింఛన్లు అందించడం జరిగింది. ఇంకా ఈ నెలలో 23,333 మందికి సంబంధించిన ప్రపోజల్స్ రావడం జరిగింది. వచ్చే నెలలో వీరికి కూడా పింఛన్లు అందించే కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేస్తున్నాను.

దీనిలో వృద్ధాప్య పింఛన్లు 13.39 లక్షలు, వితంతువులు 13.25 లక్షలు, దివ్యాంగులకు 4.5లక్షలు, చేనేత కార్మికులకు 34,000 మందికి పింఛన్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా కల్లు గీత కార్మికులకు 57,000 మందికి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు 31,000 మందికి బీడీ కార్మికులు 3,49,000 మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. షెడ్యూల్డు కులాలకు 17 శాతం, షెడ్యూల్డు తెగలకు 9 శాతం, వెనుకబడిన తెగలకు 56 శాతం, మైనార్టీలకు 7 శాతం, ఇతరులకు 11 శాతం అన్ని వర్గాల వారికి పింఛన్లు అందజేయడం జరుగుతుంది.

పెద్ద నోట్ల రద్దు కారణంగా నగదుకు కొంత ఇబ్బంది ఏర్పడింది. ఈ పరిస్థితులలో పంచాయితీ శాఖ ద్వారా ఆసరా పింఛన్లకు సంబంధించి రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నవంబర్ 28, డిసెంబర్ 17న లేఖలను రాయడం జరిగింది. ప్రత్యేకంగా వీరికి పింఛన్లను అందించడం కోసం నగదును పోస్టాఫీసులకు, బ్యాంకులకు పంపించమని మరియు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయమని కోరడమైనది. డిసెంబర్ 2వ తారీఖున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులతో మాట్లాడి పోస్టాఫీసు ద్వారా రూ.30.00 కోట్లను కేవలం పింఛనుదారులకు ఇవ్వడానికి నిధులను విడుదల చేయడం జరిగింది.

గౌరవ ఎల్‌ఓపిగారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో కూడా పింఛన్లు ఇస్తున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాలలో పింఛన్లు వికలాంగులకు బీహార్‌లో రూ.300/-, కర్ణాటకలో రూ.500/- ఇస్తున్నారు. అధిక జనాభా కలిగిన కర్ణాటకలో మొత్తం పింఛన్లు దాదాపు 14 లక్షల మందికి ఇస్తుంటే మన రాష్ట్రంలో సుమారు 35 లక్షల మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. మహారాష్ట్రలో నెలకు రూ.600/-, తమిళనాడులో రూ.1000/-, ఉత్తర ప్రదేశ్‌లో రూ.400/- చొప్పున పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. భారతదేశంలోని ఏ రాష్ట్రాన్ని పరిశీలించినా మన కంటే తక్కువగానే పింఛన్లు ఇస్తున్నారు.

10.40 ఉ. గౌరవ ఎల్‌ఓపిగారు మాట్లాడుతూ దివ్యాంగులకు సంబంధించి వారికి పింఛన్లు రావడం లేదు, ఎటువంటి అంగవైకల్యం లేకపోయినా కొందరు పింఛన్లు అక్రమంగా పొందుతున్నారని చెప్పారు. అటువంటివి గతంలో జరిగి ఉండవచ్చు. ఇక్కడ ఒక విషయం గమనించవలసి ఉంది. అంగవైకల్యం గురించి నిర్ధారణ చేయడానికి ఐదుమంది డాక్టర్లు సర్టిఫై చేయవలసి ఉంటుంది. ఒక డాక్టరు, ఇద్దరు డాక్టర్లు తప్పు చేయడానికి అవకాశం ఉండవచ్చు, కాని ఐదు మంది డాక్టర్లు తప్పుడు సర్టిఫికెట్‌ను ఇవ్వలేరు. ఆ డాక్టర్ల బృందం సర్టిఫై చేసిన తరువాతనే ఈ దివ్యాంగులకు పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది.

ఇంత గొప్ప కార్యక్రమం ప్రభుత్వం తలపెట్టినప్పుడు అందరూ స్వాగతించాలి. అభినందించాలి. ఈ పింఛన్ల కార్యక్రమం ప్రారంభం కావడానికి ముందు, ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. అప్పుడు ప్రతిపక్ష పార్టీలు విమర్శలకు దిగాయి. రేషన్ కార్డులు రద్దు చేస్తారు, పింఛన్లు నిలిపివేస్తారు అంటూ తప్పుడు ప్రచారాలు చేశాయి. గత ప్రభుత్వ హయాంలో 29 లక్షల పింఛన్లు ఉంటే, ఈ ప్రభుత్వం వచ్చినతరువాత, కుటుంబ సర్వే చేసిన తరువాత 35 లక్షల పింఛన్లు ఇస్తున్నాము. అంటే ప్రజలకు మేలు కలగాలని ఇంత గొప్ప కార్యక్రమం తలపెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ భర్తలు వదిలివేసిన మహిళలకు కూడా ఈ పింఛన్లు ఇస్తే బాగుంటుందని సూచించారు. కాని అది కరెక్టు విధానం కాదు. ఆచరణ సాధ్యం కూడా కాదు. ఎందుకంటే ఈ పింఛన్లు ఇచ్చేది 65 సంవత్సరాల వయసు దాటిన వారికి. అంగవైకల్యం కలిగిన వారికి. భర్తలు వదిలివేసిన మహిళలు వివిధ రకాల పనులు చేసుకోగలిగే శారీరక సామర్థ్యం కలిగి ఉంటారు. అటువంటి వారికి ఎస్సీ కార్పొరేషన్ మరియు బిసి కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్ మరియు బ్యాంకుల ద్వారా ప్రభుత్వ సపోర్టు ఉంటుంది. వారికి ఆర్థిక సహాయం అందించి, వారి యొక్క ఆదాయాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఉన్నాయి. అలాగే ఐకెపి మరియు స్త్రీ నిధి పథకాల ద్వారా వారికి చేయూతను అందిస్తున్నాము. డైరీ, పౌల్ట్రీ వంటి ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతున్నది. ఒకవేళ ప్రభుత్వం అటువంటి మహిళలకు పింఛన్లు ఇచ్చినట్లయితే, తప్పులు జరగడానికి కూడా ఆస్కారముంటుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (శాసనసభ-నియోజకవర్గం) అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ప్రభుత్వం National Payment Corporationతో ఏమైనా ఒప్పందం కుదుర్చు కుంటున్నదా, లేదా? అలా ఒప్పందం కుదుర్చుకున్నట్లయితే దాదాపు కోటి రూపాయల సర్‌చార్జి భారం పింఛన్‌దారుల మీద పడుతుందా, లేదా? పింఛన్‌దారులకు మాన్యువల్ చెల్లింపుల విధానానికి స్వస్తి పలికితే, బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా చెల్లింపులకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? మరోపక్క అభయ హస్తం పింఛన్లు కూడా నిలిచిపోయాయి. కొత్త అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ అంశాలకు సమాధానం చెప్పాలి. అలాగే మా ఎల్‌ఓపిగారు కూడా పింఛన్ల విషయంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. వృద్ధులు లైన్లలో నిలబడ, స్పృహ తప్పి, పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. మానవీయ కోణంలో ఆలోచించండి. బ్యాంకుల్లో పెద్ద నోట్ల రద్దు నేపథ్యంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. వాటికి సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గత యాభై రోజుల నుండి డీమానిటైజేషన్ వల్ల పింఛన్ల చెల్లింపుల్లో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. దాన్ని అధిగమించడం కోసం ఆర్‌బిఐతో మాట్లాడి, నగదు తెప్పించే ఏర్పాట్లు చేశాము. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఒక అంశాన్ని చెప్పడం జరిగింది. ఏ ఒక్క పింఛన్ చెల్లింపు ఒక్క నెల కూడా ఆలస్యం కాలేదు. వారం, లేదా పది రోజులు. అది కూడా బ్యాంకులు, పోస్టాఫీసుల్లో ప్రాసెస్ వల్ల ఆ విధమైన ఆలస్యం జరిగింది. మాన్యువల్‌గా చెల్లింపులు చేస్తామని చెప్పడం కూడా వాస్తవమే. గత నెల వరకు సుమారుగా 3.50 లక్షల మందికి మాన్యువల్‌గా, బయో మెట్రిక్ విధానం అనుసరిస్తూ, పింఛన్ల చెల్లింపులు జరిగేవి. వచ్చే నెల నుండి మాన్యువల్ విధానం కాకుండా, 100 శాతం బయో మెట్రిక్ విధానం అనుసరిస్తూ, బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా పింఛన్ల చెల్లింపు జరుగుతుంది. ఎక్కడా కూడా ఒక్క రూపాయి కూడా ప్రజాధనం వృథా కాకుండా చూడడం కోసం, ఎక్కడా కూడా తప్పులకి అవకాశం లేకుండా చేయడం కోసం, పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం

ఉపయోగించుకుంటూ, 100 శాతం పారదర్శకతతో ఈ పింఛన్ల చెల్లింపులు జరుగుతాయని మనవి చేస్తున్నాను. కొత్తవాళ్లకు కూడా పింఛన్లు చెల్లించడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం మిగతా రంగాలలో ఏ విధంగానైతే నెం.1గా నిలిచిందో, ఈ పింఛన్ల చెల్లింపుల విషయంలో కూడా నెం.1గా ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. అర గంటకు పైగా మంత్రిగారు సమాధానం చెప్పినారు. రెండు విషయాలు ప్రభుత్వమే అంగీకరించింది. పింఛన్ల చెల్లింపుల విషయంలో డేట్ క్లారిటీ లేదు. ఒకసారి 9వ తారీఖున ఇచ్చారు, మరొక నెల 19వ తేదీన, ఇంకొక నెల 21వ తారీఖున ఇచ్చినారు. నేను చెప్పేది ఏమిటంటే ప్రభుత్వోద్యోగులకు ఏ విధంగానైతే ఫస్ట్ తారీఖున జీతాలు చెల్లిస్తున్నారో, అదే విధంగా ఈ పింఛన్‌దారులకు కూడా ఒక డేట్ అనుకుని, ఆ డేట్‌నాడు వారికి పోస్టాఫీసులలోనో, బ్యాంకులలోనో లేక బయోమెట్రిక్ విధానం ద్వారానో, మీరు ఏ సిస్టం అనుకుంటారో ఆ సిస్టం ద్వారా వారికి ఖచ్చితంగా పింఛన్లు అందేటట్లు చూడాలి. వాళ్లకు ఒక భరోసా కల్పించండి. ఆ విషయం గురించి స్పెసిఫిక్‌గా చెప్పడం లేదు. మన పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మన కంటే బాగా ఇస్తున్నారు. అక్కడ మన కంటే ఎక్కువ సంఖ్యలో పింఛన్‌దారులు ఉన్నారు. మన రాష్ట్రం ఎందుకు ఆ విధంగా చేయడం లేదు? మీరు మంచి పని చేస్తే కాదని మేము ఎప్పుడూ అనలేదు. రెండు వందల నుంచి వెయ్యి రూపాయలు చేస్తే మెచ్చుకున్నాము.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వ ఖజానా నుండి బ్యాంకులు, పోస్టాఫీసులకు నిర్ణీత సమయంలోనే డబ్బు పంపిస్తున్నాము. ఎక్కడా కూడా ఒక్క నెల కూడా ఆలస్యం కాలేదు. అయితే గ్రామాలలో బ్యాంకులు లేని కారణంగా, సాంకేతిక పరిజ్ఞానం లేని కారణంగా డిస్ట్రిబ్యూషన్‌లో ఆలస్యం జరుగుతున్నది. అందుకే ఇప్పుడు డైరెక్టుగా రిజర్వు బ్యాంకు నుండి నేరుగా పోస్టాఫీసులకు డబ్బు పంపడం జరుగుతున్నది. డీమానిటైజేషన్ విధానం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కోవడానికి మన రాష్ట్రం ముందున్నది. ఏ రోజునైతే ప్రభుత్వ ఖజానా నుండి డబ్బు పంపడం జరిగిందో, అదే రోజున గ్రామాలలో ఉండే ప్రజలు డబ్బు డ్రా చేసుకోవడానికి అవకాశం ఉండే విధంగా మార్పులు చేశాము. ఆ దిశగా అడుగులు వేస్తున్నాము. త్వరలోనే ఆ రోజు రాబోతున్నది. గ్రామ స్థాయిలో బ్యాంకులు లేకపోవడం వల్ల, ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లింపుల ఏర్పాటు చేస్తున్నాము.

మిస్టర్ చైర్మన్: ప్రశ్న నెం. 1729 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

## బిందు సేద్యం యూనిట్లకు చెల్లింపులు

ప్రశ్న నెం. 1478 (81)

డా. వి. భూపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలకు గాను ఎస్.సి., ఎస్.టి, సాధారణ కేటగిరి రైతులకు బిందు సేద్యం యూనిట్ల పంపిణీ కోసం నిర్ధారించిన లక్ష్యాలు, సాధించిన వివరాలు ఏమిటి ?

(ఆ) మంజూరైన యూనిట్ల సంఖ్య, నిధులు ఇంకా విడుదల చేయవలసినవి ఎన్ని, దానికి గల కారణాలు ఏమిటి ?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):- (అ) సవివర పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఆ) సవివర పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

సభా సమక్షంలో ఉంచేందుకుగాను 2014-15, 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాలలో ఎస్.సి., ఎస్.టి., సాధారణ కేటగిరి రైతులకు బిందు సేద్యం యూనిట్ల పంపిణీ కోసం నిర్ధారించిన లక్ష్యాలు, సాధించిన వాటి వివరాలను చూపే పట్టిక (ప్రశ్న నెం. 1478కు అనుబంధం)

| వరుస | సంవత్సరం | లక్ష్యాలు (హెక్టార్లు) | | | | సాధించినవి (హెక్టార్లు) | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | | ఎస్.సి. | ఎస్.టి. | సాధారణ | మొత్తం | ఎస్.సి. | ఎస్.టి. | సాధారణ | మొత్తం |
| 1. | 2014-15 | 8567 | 6219 | 41844 | 55630 | 3139 | 4146 | 23307 | 30592 |
| 2. | 2015-16 | 6359 | 3783 | 29478 | 39620 | 4833 | 5447 | 29579 | 39859 |
| 3. | 2016-17 | 6145 | 3656 | 28484 | 38285 | 2927 | 3046 | 21160 | 27133 |
| | మొత్తం | 21071 | 12658 | 99806 | 133536 | 10900 | 12639 | 74046 | 97584 |

సభా సమక్షంలో ఉంచేందుకుగాను మంజూరు చేసిన యూనిట్ల సంఖ్య, నిధులు ఇంకా విడుదల చేయవలసినవి, అందుకుగల కారణాల వివరాలను చూపే పట్టిక/వివరణ.

సంవత్సరం వారీగా, కేటగిరి వారీగా విడుదలలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

రూ. లక్షలలో

| వరుస సంఖ్య | సంవత్సరం | ఎస్.సి. | ఎస్.టి. | సాధారణ | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | 2014-15 | 2963.35 | 1480.65 | 14719.00 | 19163.00 |
| 2. | 2015-16 | 2574.19 | 1697.43 | 14761.38 | 19033.00 |
| 3. | 2016-17 | 544.87 | 978.59 | 867.50 | 2390.96 |
| | మొత్తం | 6082.41 | 4156.67 | 30347.88 | 40586.96 |

2016-17 సంవత్సరానికి సంబంధించిన చెల్లింపులు పురోగతిలో వున్నాయి. 2016-17 నిమిత్తం జారీచేసిన బడ్జెట్ విడుదల ఉత్తరువులకుగాను రూ. 78.49 కోట్ల మొత్తాన్ని ఇంకా విడుదల చేయవలసివుంది.

డా. ఆర్. భూపతి రెడ్డిః అధ్యక్షా, 2014-15లో ప్రభుత్వం 70 శాతం వరకు టార్గెట్‌ను చేరుకోవడం జరిగింది. 2015-16లో 95 శాతం, 2016-17లో 60 శాతం టార్గెట్ రీచ్ అయినట్లు సమాచారంలో చూపించారు. ఎస్సీ కేటగిరిలో 50 శాతం కూడా రీచ్ కాలేదు. అలాగే నిధుల కేటాయింపు విషయంలో కూడా 2014-15, 2015-16 మరియు 2016-17 సంవత్సరాలు చూస్తే తగ్గినట్లు కనిపిస్తున్నది. ఇందుకు గల కారణాలు గౌరవ మంత్రిగారు చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ భూపతిరెడ్డిగారు చెప్పినట్లుగా 2014-15 సంవత్సరంలో టార్గెట్స్ తగ్గలేదు. ఉదాహరణకు ఎస్సీ, ఎస్టీ, జనరల్ కేటగిరీలను మొత్తం కలుపుకుంటే 55,630 హెక్టార్లు. అందులో ఎస్సీ 8567 హెక్టార్లయితే, అచీవ్‌మెంట్ వచ్చి 3139 హెకార్లు. ఎస్టీల విషయానికి వస్తే 5219 హెక్టార్లు. అచీవ్‌మెంట్ వచ్చి 4146 హెక్టార్లు. రెండవ సంవత్సరం అంటే 2015-16కి వచ్చినట్లయితే ఎస్సీలు 6359 హెక్టార్లు, అచీవ్‌మెంట్ వచ్చి 4833. ఎస్టీ 3783, అచీవ్‌మెంట్ 5447 హెక్టార్లు. ఈ సంవత్సరం కార్యక్రమం కొనసాగుతున్నది. ఇప్పటి వరకు ఎస్సీలకు 6145 హెక్టార్లు నిర్ణయించగా, 3,000 హెక్టార్లకు ఇవ్వడం జరిగింది. ఎస్టీలకు 3656 హెక్టార్లకుగాను 3046 హెక్టార్లకు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన డబ్బులు సరిపోకపోతే, నాబార్డ్ నుండి నిధులు సేకరించడం జరిగింది. నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు కలుపుకుని రూ.1,092 కోట్ల రూపాయలతో, పెండింగ్ అప్లికేషన్సును కలుపుకుని త్వరలోనే మంజూరు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. మైక్రో ఇరిగేషన్ విషయంలో ఇంత పెద్ద సబ్సిడీ ఇచ్చే రాష్ట్రం దేశం మొత్తంలో మన తెలంగాణ రాష్ట్రమేనని మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం ఇస్తున్నాము. బిసిలకు 90 శాతం ఇస్తున్నాము. దేశంలో బిసిలకు సబ్సిడీ ఎక్కడా ఇవ్వడం లేదు. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతున్నది.

ఈ విధంగా పెద్ద ఎత్తున సబ్సిడీ ఇవ్వడం వల్ల, మామూలుగా వచ్చే దరఖాస్తుల కంటే ఎక్కువ వచ్చాయి. 1,30,000 హెక్టార్లకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. నాబార్డ్ నుండి ఫండ్స్ వచ్చాయి కాబట్టి, పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నరేందర్ రెడ్డిః (స్థానికసంస్థలు - రంగారెడ్డి) అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో మేడ్చల్ వంటి చోట్ల కూరగాయలు ఎక్కువగా పండిస్తున్నారు. ఎందుకంటే జంటనగరాలకు దగ్గరలో ఈ ప్రాంతాలు ఉంటాయి. రైతుల దరఖాస్తులు 3,500 హెక్టార్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నాయి. అదే విధంగా రంగారెడ్డి జిల్లాలో పాలీహౌస్‌లు ఎక్కువగా పెడుతున్నారు కాబట్టి వారికి ఎక్కువ నిధులు ఇచ్చి, ప్రోత్సహించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌కు సమీపంలో ఉంటుంది. వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో మా దగ్గర ఈ రోజు వరకు ఉన్న దరఖాస్తుల సంఖ్య 3,820. హెక్టార్లలో చెప్పాలంటే 3894. వీటన్నిటికి తప్పకుండా మంజూరు ఇస్తాము. ఇవి కాకుండా ఈ రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా, వినియోగదారులకు సరసమైన ధరలకు కూరగాయలు దొరికే విధంగా, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు క్లస్టర్స్‌ను తయారు చేస్తున్నాము. రాష్ట్రంలో మొత్తం 54 క్లస్టర్స్‌ను తయారు చేయడం జరిగింది. వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని, అదే విధంగా రైతులు ఎక్కువ పంట పండించి నష్టపోకుండా, తక్కువ పంట పండించినప్పుడు వినియోగదారుడు నష్టపోకుండా ఇటు వినియోగదారుడు అటు రైతులు లాభపడే విధంగా ఈ క్లస్టర్స్‌ను తయారు చేశాము. ఇంతవరకు ఉన్న మొత్తం పెండింగ్ దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేస్తామని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SALARIES FOR CONTRACT LECTUERS WORKING IN JUNIOR AND DEGREE COLLEGES

Q.No.1718 (117)

Sri Syed Altaf Hyder Razvi, MLC, Sri Syed Aminul Hasan Jafri, MLC:-Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) Whether it is a fact that number of Contract Lecturers are working in Government Aided Degree and Junior Colleges in the State against the sanctioned vacancies since long time;

(b) Whether it is also a fact that these Contract Lecturers are getting very meager salaries;

(c) If so, the action taken to solve their problems?

DEPUTY CHIEF MINISTER (EDUCATION) (SRI KADIYAM SRIHARI):- (a) Yes, Sir. Contract Lecturers are working in Government Degree & Junior Colleges only in the State. There are no Contract Lecturers working in Aided Degree and Junior Colleges.

(b) No, Sir. In respect of Contract Lecturers working in Government Junior Colleges, the remuneration has been enhanced from Rs.18000/- per month to Rs.27,000/- per month vide G.O. Rt. No. 409, Higher Education (IE) Department, dt: 24.12.2016. In respect of Contract Lecturers working in Government Degree Colleges, proposal for enhancement of remuneration from existing Rs.20,700/- per month is under consideration of the Government.

(c) Does not arise.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency) Thank you, Chairman Sir. According to the information we have, there are about 926 Lecturers working in Degree Colleges on contract basis and 3687 Lecturers working in Junior Colleges. These appointments were done way back in the year 2000 vide G.O. Ms. No. 142 with respect to the Degree College Lecturers and vide G.O. Ms.No. 143 with respect to the Junior College Lecturers. Both these appointments have been done in the year 2000 i.e. over 16 years have passed. When they were appointed, they were appointed on a meager salary of Rs.4,000/- per month for Junior Lecturers.

Now, the situation after the Telangana Rashtra Samithi has come to power, it was promised that the services of the Contract Lecturers would be regularized. The Contract Lecturers position is such that the salary paid to them is Rs.18,000/- per month for Junior College Lecturers while Rs.20,000/- per month is paid for Degree College Lecturers. There is lot of agitation. The Lecturers are sitting on hunger strike demanding for enhancement of their salaries. The very important promise made by the Government is 'Regularization' of their services, since regularization was being done in all other Departments. But until the regularization is done, atleast the salaries as per the Pay Revision Commission i.e. Rs.36,100/- per month should be given, but these Lecturers are getting only Rs.18,000/- per month. Like our Hon'ble Minister gave answer that the Government will enhance the salary to Rs.27,000/- per month, this G.O. was released for Junior College Lecturers, but it is not implemented. They are demanding to pay Rs.36,100/- per month a salary as per Tenth Pay Revision Commission.

Another important aspect is, every the contract is being renewed and in full year, they get salary of TEN months. They are demanding to pay them 12 months' salary and the women Lecturers are demanding for maternity leave. The Government should consider these requests. The very important aspects are (1) regularization of services of contract Lecturers and (2) the contract Lecturers should be paid salary on a par with Tenth Pay Revision Commission scales. Sir, I would like to know through you from the Hon'ble Minister, by which their services would be regularize and what is the status in this regard. Instead of enhancing the salary to Rs.27,000/- per month, my party requests the Government to give salary @ Rs.36,100/- per month as per Tenth PRC to the

Lecturers working in Junior Colleges and accordingly to the Lecturers working in Degree Colleges also as they are in distress mood. More than 16 years have passed and justice should be done to the Lecturers. Thank you Sir.

11.00 ఉ. శ్రీ యన్.రామచంద్రరావు: (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) అధ్యక్షా, స్ట్రైక్ జరుగుతున్న సందర్భంగా కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్స్‌కి చెందిన కొంత మంది నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపింది. ఆ చర్చల ఫలితాలేమిటో సభకి తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: 2016, ఫిబ్రవరిలో జీ.ఓ.నెం.16 ద్వారా ఈ క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు వాళ్లు ఎదురుచూస్తూనే ఉన్నారు. బతుకు పోరు పేరుతో నిన్న నాకు ఈ రెప్రజెంటేషన్ ఇచ్చారు, ఆ దీక్షా శిబిరానికి నేను కూడా పోవడం జరిగింది. జీ.ఓ. నెం.142, 143, 3 .. ఈవిధంగా వాళ్లు అన్ని జీ.ఓ.లను ఉటంకించారు. అది వాళ్ల న్యాయ సమ్మతమైన కోరిక. వాళ్లరెమ్యునరేషన్ 50 శాతం పెంచే కార్యక్రమానికి సంబంధించి జీ.ఓ. ఇచ్చారు. రెగ్యులరైజ్ చేసేంత వరకు వారికి బేసిక్ పేమెంటు ఇచ్చుకుంటూ వారికి పిఆర్‌సి వర్తింపజేసే కార్యక్రమం చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3600 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తున్నారు, అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కూడా కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. ఇది చాలా న్యాయ సమ్మతమైన పోరు. బతుకు పోరు పేరుతో, పనికి సమాన వేతనం రావాలని ఖమ్మం కలెక్టరేటు ముందు, ధర్నా చౌక్‌లో ధర్నా జరుగుతోంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. అది వాళ్లన్యాయపరమైన డిమాండు, దయచేసి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కి 50శాతం జీతాలు పెంచినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తోబాటు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలలో అవర్స్ బేసిస్‌లో కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్నారు. 2008లో జారీ చేసిన జీ.ఓ.నెం.241 ప్రకారంగా ఒక పీరియడ్‌కి వంద రూపాయల చొప్పున వీళ్లంతా పని చేస్తున్నారు. 2008 నుంచి గత ప్రభుత్వాలు వీళ్లను అదేవిధంగా వదలేశాయి. ఈ అంశానికి సంబంధించి మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి ఒక రెప్రజెంటేషన్ కూడా పంపించాం. వాళ్లు కాలేజీల్లో ఫుల్‌టైము పని చేస్తున్నారు, కాలేజీకి ఉదయం వచ్చి సాయంత్రం వరకు పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కి ఇచ్చినట్లుగా వాళ్లకు కూడా వేతనాలు పెంచి ఇచ్చినట్లయితే బాగుంటుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో 16 సంవత్సరాల నుంచి ఈ కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. వీళ్ల సర్వీసులను క్రమబద్ధీకరించాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం జీ.ఓ. జారీ చేసింది. అయితే కొంత మంది నిరుద్యోగులు ఆ విషయంపై కోర్టుకెళ్లారు. ఆ అంశంపై మన రాష్ట్ర ప్రభుత్వపరంగా కౌంటర్ దాఖలు చేసి స్టే ను వెకేట్ చేసే ప్రయత్నం ఎంతవరకు వచ్చిందో చెప్పాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌కి ఏరకంగా రెమ్యునరేషన్ పెంచాలనే దానికి సంబంధించి ఫైనాన్స్ డిపార్టుమెంటు జీ.ఓ.నెం.14ను జారీ చేయడం జరిగింది. దాని ప్రకారంగా "The remuneration shall be fixed not exceeding 50% enhancement of the existing remuneration". ఇప్పుడున్న రెమ్యునరేషన్‌కి 50శాతం కంటే మించకుండా పెంపుదల చేయాలని చెప్పారు. జీఓ. నెం.14కి అనుగుణంగా ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కి రెమ్యునరేషన్ పెంచడం జరుగుతోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3687 మంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. వాళ్లందరికీ ప్రస్తుతం ఇస్తున్న రూ.18వేల రెమ్యునరేషన్‌ను 50శాతం పెంచి రూ.27వేలు ప్రతినెలా ఇచ్చేటట్లుగా, జనవరి, 2017 నుంచి అది అమలయ్యేలా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దాదాపుగా 926 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ పని చేస్తున్నారు. వాళ్లు గాకుండా ఇంకొక 20 మంది మినిమమ్ టైమ్ స్కేల్‌లో పని చేస్తున్నారు. వీళ్లరెమ్యునరేషన్‌ని రూ.20700 నుంచి రూ.31050కి పెంచాలని కోరుతూ ఫైనాన్స్ డిపార్టుమెంటుకి ప్రతిపాదనలు పంపించాం. గవర్నమెంటు డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కి రెమ్యునరేషన్ పెంచడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

టిఆర్‌యస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఆమేరకు టిఆర్‌యస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికలకు వెళ్లడం జరిగింది. ప్రజలు ఆశీర్వదించి మాకు అవకాశం ఇచ్చారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు... మన రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనే నిర్ణయం తీసుకున్న నిర్ణయాన్ని కేబినెట్‌లో ఆమోదించడం జరిగింది. వీళ్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలనే ప్రక్రియ ప్రారంభించిన క్రమంలో, ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన జేఏసి నాయకులుగా చెప్పుకొంటున్న కొంతమంది హైకోర్టుకి వెళ్లడం జరిగింది. ఈ అంశంపై హైకోర్టులో హియరింగ్ పూర్తి అయ్యేంత వరకు ఈ రెగ్యులరైజేషన్ ప్రాసెస్‌ను ఆపాలని హైకోర్టు డైరెక్షన్ ఇవ్వడంతో ఈ ప్రాసెస్ ఆగిపోయింది. దానిపై ఆల్‌రెడీ అదనపు అడ్వకేట్ జనరల్ గారికి చెప్పాం, this is the commitment of the State Government అని చెప్పి త్వరగా హైకోర్టు నుంచి అనుమతులు పొందాలని చెప్పాం. త్వరలోనే హైకోర్టునుంచి ఒక అనుకూలమైన ఆదేశం గానీ, తీర్పుగానీ వస్తుందని భావిస్తున్నాం. But I want to say one thing. తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకి సంబంధించినంత వరకు మేము కమిటెడ్‌గా, చిత్తశుద్ధితో ఉన్నాం, మా చిత్తశుద్ధిని ఎవ్వరూ శంకించనవసరం లేదు. రాష్ట్రంలో కొంత మంది రాజకీయ కారణాలతో ధర్నాలు చేస్తున్నారు. వీళ్లందరికీ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీ ఇష్యూస్ పట్ల కమిటెడ్‌గా ఉంది, రెగ్యులరైజేషన్‌కి కట్టుబడి ఉంది, కోర్టు నుంచి ఆదేశాలు రాగానే ఆ ప్రాసెస్ ప్రారంభమవుతుంది, ఎవ్వరు కూడా ఆందోళన చెందనవసరం లేదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir I asked the Hon'ble Minister that the contract Lecturers are getting 10 months salary only per annum. Whether the Government will come forward to provide them 12 months salary and also the women Lecturers have to be paid salaries during the maternity leave period. You cannot expect that women Lecturers will attend the College while being delivered a baby.

Contract Lecturers کا position آج یہ ہے کہ ان کو جو salary مل رہی ہے، وہ Rs.18,000/- for Junior College Lecturers and Rs.20,000/- for Degree College Lecturers. تو اس میں آج کافی Lecturers agitated ہیں، they are sitting on hunger strike etc. demanding for their salaries to be enhanced. اس میں very important promise which was made by the Government was the regularization of their services. Since regularization of the services is being done in all the Departments, تو ان کا بھی demand ہے صاحب، but until regularization is done, جو تنخواہیں PRC کے حساب سے ملنا چاہئے، وہ they should get 36,100/- but ان کو مل رہے ہیں Rs.18,000/- only. But, as our Minister Saheb has given the answer that their salary would be enhanced to Rs.27,000/-. یہ جی او کا Junior Colleges کے Lecturers کی حد تک لیکن اس کو ابھی implement نہیں کیا گیا۔ تو ان لوگوں کا demand ہے کہ as per 10th PRC, ان کو Rs.36,100/- ہوتا ہے تو that they are demanding. And very important is these Contract Lecturers, ہر سال ان کا renew contract ہوتا ہے۔ In one full year, they get a salary of 10 months only. So, they are demanding 12 months salary also, and for Women Lecturers, they are not getting paid Maternity Leave. تو وہ بھی ان کا ایک بہت demand important ہے۔ So, I think that the Government should consider that also. But very important is the regularization of their services and salary to be paid on par with 10th PRC. میں منسٹر صاحب سے یہ جاننا چاہوں گا کہ آپ ان کو کب تک regularize کر رہے ہیں؟ ان کا status کیا ہے؟ ان کے regularization کا process کہاں تک پہنچا؟ اور ان کو enhancing their salary to Rs.27,000/-, my Party's request from our side is to give them 10th PRC, give Rs.36,100/- for the Lecturers who are working in the Junior Colleges, and accordingly the Degree Colleges also. They are in distress, 16 years have passed in their service. وہ 16 سال سے کام کر رہے ہیں۔ ان کے ساتھ انصاف ہونا چاہئے۔ میں سمجھتا ہوں کہ منسٹر صاحب اس پر detailed reply دیں گے۔

SRI KADIAM SRIHARI: We cannot extend the benefits to the employees working on contract that are extended to the permanent employees.

## విత్తనాభివృద్ధి సంస్థ ఆధునికీకరణ

ప్రశ్న నెం. 1477 (67)

డా. ఆర్. భూపతిరెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్రాన్ని భారత విత్తన భాండాగారంగా చేయడానికి విత్తనాభివృద్ధి సంస్థను నవీకరించేందుకు ఏవేని ప్రణాళికలను రూపొందించడమయిందా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవ వ్యవసాయ, సహకార, ఉద్యానవన, పట్టుపురుగుల పెంపకం & విత్తన సంస్థ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి):- (అ) అవునండీ.

(1) రాష్ట్రంలోని అనుకూలమైన వ్యవసాయ వాతావరణ పరిస్థితులను మరియు రాష్ట్రాన్ని భారత విత్తన భాండాగారంగా చేయాలనే రాష్ట్ర దృక్పథాన్ని పరిగణనలోకి తీసుకుని 2015-16లో వున్న 4.00 లక్షల క్వింటాళ్ళ వివిధ రకాల పంటల విత్తన ఉత్పత్తిని 2016-17 సంవత్సరానికి రెండింతలుగా 8.60 లక్షల క్వింటాళ్ళకు చేయాలని విత్తనాభివృద్ధి సంస్థ లక్ష్యాన్ని రూపొందించుకుంది.

(2) ఆశించిన ఎఫ్/ఎస్ మరియు సి/ఎస్ విత్తన ఉత్పత్త 2016-17 సంవత్సరానికి రూ.6.15 లక్షల క్వింటాళ్ళు.

(3) ప్రస్తుతమున్న విత్తన ప్రాసెసింగ్ సామర్థ్యం సంవత్సరానికి 3.48 లక్షల క్వింటాళ్ళు. పెంచవలసిన అదనపు సామర్థ్యం సంవత్సరానికి 1.71 లక్షల క్వింటాళ్ళు.

(4) ప్రస్తుతమున్న నిల్వ సామర్థ్యం 4.6 లక్షల చదరపు అడుగులు కాగా హెచ్చింపవలసిన అదనపు సామర్థ్యం 0.20 లక్షల చదరపు అడుగులు.

(5) ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ పథకాలు, ఆర్‌కెవివై, సీడ్ చైన్‌ల ద్వారా భరించడమువుతున్నది.

డా. ఆర్. భూపతిరెడ్డి : (స్థానిక సంస్థలు - నిజామాబాద్) అధ్యక్షా, తెలంగాణాలో ఉన్నటువంటి topographical, environmental situation బట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్‌గా తయారు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. మంత్రిగారు ఇచ్చిన సమాధానాలు చాలా వరకు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, రాష్ట్రంలో క్వాలిటీ సీడ్ ఉత్పత్తి చేయాలని ఉన్నప్పటికీ, నకిలీ విత్తనాల సమస్య మన రాష్ట్రంలో బాగా ఉందనే అంశాన్ని గతంలో కూడా మేము సభలో ప్రస్తావించాం. సీడ్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంటుకి సంబంధించి హార్టీకల్చర్ యూనివర్శిటీ మరియు సీడ్ కార్పోరేషన్లను అనుసంధానం చేసి సీడ్ ప్రొడక్షన్‌లో ఏమైనా రీసెర్చ్ చేస్తున్నారా? క్వాలిటీ కంట్రోల్‌కి మీరు తీసుకున్న చర్యలేమిటి? దయచేసి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తయారుచేసే క్రమంలో ఏ జిల్లాలో, ఏ ప్రాంతంలో ఏ విత్తనం అవసరముందో ఆ విత్తనానికి సంబంధించి అక్కడే రైతులకు ఫౌండేషన్ సీడు ఇచ్చి వారి ద్వారా సర్టిఫైడ్ సీడును పొంది, అక్కడే నిల్వ చేసి ప్రాసెస్ చేసి తిరిగి దాన్ని సబ్సిడీ మీద రైతులకు ఇవ్వాలన్నది మొదటి లక్ష్యం. దీంట్లో భాగంగానే ఇప్పుడున్న 3.48లక్షల క్వింటాళ్ల కెపాసిటీకి అదనంగా 1.71లక్షల క్వింటాళ్లను పెంచుతున్నాం. ఇది గాకుండా కొత్తగా మళ్లీ 1.68 లక్షల క్వింటాళ్లకోసం ప్రతిపాదిస్తున్నాం, మొత్తం కలిపి 6.80లక్షల క్వింటాళ్ల ప్రతిపాదనలు తయారుచేశాం. ఇప్పుడున్న స్టోరేజీ కెపాసిటీని 4.16 లక్షల స్క్వేర్ ఫీట్ నుంచి 5.56లక్షల స్క్వేర్ ఫీట్స్‌కి పెంచుతున్నాం. దానికి రూ.18కోట్ల నుంచి రూ.20కోట్లు అవసరమవుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా విత్తన ధృవీకరణ సంస్థని బలోపేతం చేశాం. దానికి ఇంత వరకు స్టాఫ్ లేకుండె. ఈ మధ్య కాలంలో 17మంది ఉద్యోగులను అందులో నియమించి వారికి బాధ్యతలు అప్పగించాం. మొట్టమొదటసారిగా విత్తన ధృవీకరణ సంస్థకి విత్తన ధృవీకరణ చేయడానికి రూ.3.5కోట్లు ఈసంవత్సరం ఇచ్చాం. నిజామాబాదు, వరంగల్ జిల్లాలలో సొంత భవనాల కోసం రూ.95లక్షలు, ఆర్‌వివై క్రింద రూ.6కోట్లు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రమే గాకుండా నాలుగు రాష్ట్రాల విత్తనాలను ధృవీకరించే అధికారాన్ని మన విత్తన ధృవీకరణ సంస్థకి కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఇటీవల కాలంలో హైదరాబాదులో రెండు వర్క్‌షాపులను నిర్వహించాం. మన విత్తన ధృవీకరణ సంస్థ డైరెక్టర్‌ని అంతర్జాతీయ స్థాయిలో కూడా డైరెక్టర్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఇది మన రాష్ట్రానికి గర్వకారణం. విత్తన పరిశోధన, విత్తన ధృవీకరణ పకడ్బందీగా చేసి, ఈ రాష్ట్రంలో నకిలీ విత్తనాల బెడద లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యుల కోరిక మేరకు ప్రశ్న నెం.1621 ని వాయిదా వేయడమైంది.

## క్షౌర శాలలకు విద్యుత్తు బిల్లుల్లో రాయితీ

ప్రశ్న నెం. 1636 (118)

సర్వశ్రీ సంకూరి రాజు, డి.రాజేశ్వరరావు, ఎం.ఎల్.సిలు.:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) విద్యుల్ టారిఫ్ రాయితీని హెయిర్ కటింగ్ సెలూన్‌లకి కూడా పొడిగించాలని ప్రతిపాదించడమయిందా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

(ఇ) ఎంత మంది ప్రజలు లబ్ధి పొందుతారని ఆశించడమయింది?

(ఈ) ప్రతిపాదిత రాయితీకి సంబంధించి రాష్ట్ర ఖజానాపై పడే ఆర్థిక భారమెంత?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి.జగదీశ్‌రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) 2016-17 ఆర్థిక సంవత్సరానికి టారిఫ్ ఉత్తరువు ప్రకారం, నెలకు 200 యూనిట్ల వరకు వినియోగం ఉన్నట్టి హెయిర్ కటింగ్ సెలూన్ల కోసం ప్రభుత్వం సబ్సిడీ మద్దతును పొడిగించింది.

(ఇ) రాష్ట్రంలో సుమారు 15,500 మంది వినియోగదారులు ప్రయోజనం పొందుతున్నారు.

(ఈ) బడ్జెట్‌లో రూ.3.39 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

శ్రీ డి. రాజేశ్వర్‌రావు : అధ్యక్షా, క్షౌర శాలలు నిర్వహించే వెనకబడిన వారి కోసం చర్యలు తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. వాళ్లంతా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఎవరు కటింగ్ చేయించుకుంటారా, ఎవరు గడ్డం గీయించుకుంటారా అని ఎదురు చూస్తున్నారు. ఈమధ్యన చాలా మంది గడ్డాలు పెంచుకుంటున్నారు, మన మంత్రిగారు కూడా గడ్డం గీసుకోవడం లేదు. మీద్వారా అందరినీ కోరుతున్నాను, అందరూ గడ్డాలు గీయించుకొని ఈ వెనకబడిన కమ్యూనిటీ వాళ్లను ఆదుకోవాలని, వారికి ఇంకా రాయితీలు ఇవ్వాలని సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి : అధ్యక్షా, ఈ రాయితీలు రావడంలో నాకు కటింగ్ చేసే వ్యక్తి పాత్ర కూడా ఉంది. మాకు ఇబ్బందిగా ఉంది, చాలా కాలం నుంచి అడుగుతున్నాం, మాకు రాయితీలు ఇవ్వండని అతను అడిగాడు. ఈ విషయాన్ని మొన్న ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసిన తర్వాత, వాళ్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ రాయితీలు ఇవ్వడం జరిగింది. సభ్యులు రాజేశ్వర్‌రావు కోరినట్లుగా ఎక్కువ మంది దీంట్లోకి రావలసి వుంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి వాళ్లంతా రిజిస్టర్ చేసుకొని రావాలి. మాకు వచ్చిన దాంట్లో కమర్షియల్ అని మాత్రమే ఉంటుంది, ఎవరు ఏరకమైన షాపు పెట్టుకున్నారన్నది ఉండదు, అది గుర్తించడం ఇబ్బందిగా ఉండేది. తర్వాత మున్సిపల్ మరియు పంచాయతీరాజ్ శాఖల వారికి చెప్పడం జరిగింది. ఎవరైనా వచ్చి మేము క్షౌర శాలను పెట్టుకున్నాం, సర్టిఫికేట్ ఇవ్వండని కోరితే సర్టిఫికేట్లు ఇవ్వమని చెప్పాం. ఆవిధంగా సర్టిఫికేట్స్ ఇస్తే వాటి ఆధారంగా వాళ్లకి రాయితీలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. గ్రామాల నుంచి హైదరాబాదు వరకు ఎక్కడైనా సరే వాళ్లందరూ కూడా ఈవిధంగా అప్రోచ్ అయితే, క్షౌరశాలలు పెట్టుకున్నామని సర్టిఫికేట్ సబ్మిట్ చేస్తే వాళ్లందరికీ రాయితీ వర్తిస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల అధ్యయన కేంద్రాలు

ప్రశ్న నెం. 1526 (119)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (విద్య)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) యుజిసి ప్రమాణాల ప్రకారం, ఇతర రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు చెందిన అనుబంధ సంస్థల పేరిట అధ్యయన కేంద్రాలను ఇతర రాష్ట్రాలలో నిర్వహించకూడదన్న విషయం వాస్తవమేనా?

(ఆ) రాష్ట్రంలో నిర్వహిస్తున్న సదరు అధ్యయన కేంద్రాలు ఫీజు నిమిత్తం అధిక మొత్తాలను వసూలు చేస్తూ, విద్యార్థులను మోసం చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యాశాఖ) (శ్రీ కడియం శ్రీహరి):- (అ) అవునండీ.

(ఆ & ఇ) తెలంగాణ రాష్ట్రంలో బి.ఎస్.సి. అగ్రికల్చర్ కోర్సు, ఎం.బి.ఎ కోర్సులను బోధిస్తున్న సదరు అధ్యయన కేంద్రాల కేసులను హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి పరిశీలిస్తున్నది. విద్యార్థులకు అవగాహనను కల్పించడం కోసం వారు ఒక పత్రికా వివరణను విడుదల చేశారు. అటువంటి కేసులలో తగిన చర్య తీసుకోవడానికి విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం సమర్థ

అధికారిగా ఉంది. ఆ ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్య తీసుకోవడం కోసం సంప్రదిస్తున్నది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గల్లీకి ఒక అధ్యయన కేంద్రంలాగా ఈ స్టడీ సెంటర్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇందిరాపార్కు దాటిన తర్వాత అశోక్‌నగర్‌లో ఈ అధ్యయన కేంద్రాలున్నాయి. ఎలాంటి నియంత్రణ వ్యవస్థకి లోబడి పని చేయకుండా ఇతర రాష్ట్రాల యూనివర్శిటీల పేరుతో చాలా చోట్ల విద్యార్థుల నుంచి లక్షలు లక్షలు వసూలు చేస్తున్నాయి. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా – యుజిసి నిబంధనల ప్రకారం either private or government university పేరుతో మరొక రాష్ట్రంలో అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా ఆ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి ఉండాలి. విద్యార్థులను చాలా సులభంగా దోపిడీ చేస్తున్నాయి, జలగల్లాగా పిండుతున్నాయి. ప్రమాణాలు లేవు, అటెండెన్స్ లేదు, బయోమెట్రిక్ విధానం లేదు, నియంత్రణ లేదు. వీటిల్లో బియస్సీ(అగ్రికల్చర్) లాంటి ముఖ్యమైన కోర్సులున్నాయి. జెయస్ యూనివర్శిటీకి యుజిసి పర్మిషన్ లేదు. కేవలం అగ్రికల్చర్ బియస్సీ, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల కోసమే ఈ స్టడీ సెంటర్స్ వెలిశాయి. సర్టిఫికేట్లు కోకొల్లలుగా ఇస్తున్న ఉదంతం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకి చెందిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ, రాజస్థాన్‌కి చెందిన సింగానియా యూనివర్శిటీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫిరోజాబాదుకు చెందిన జె.యస్. యూనివర్శిటీ.. ఈరకంగా వీటికి చెందిన అధ్యయన కేంద్రాలు ఎనిమిది ప్రాంతాలలో వెలిసాయి. కేవలం అగ్రికల్చర్ బియస్సీకి సంబంధించే ఇవి పని చేస్తున్నాయి. ఒక చట్టం తీసుకొచ్చి వీటిని నియంత్రించాలి. అమాయక విద్యార్థుల భవిష్యత్తుతో ఈ అధ్యయన కేంద్రాలు ఆడుకొంటున్నాయి, వీటికి ముక్కుతాడు వేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వీటి మూలంగా మన ఎక్స్‌చెక్కర్‌కి లాస్ వస్తోంది.

11.20 ఉ. మన విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక నియంత్రణ వ్యవస్థని తీసుకుంటున్న పరిస్థితిలో ప్రభుత్వం ముందు ఉన్నటువంటి తక్షణ కార్యాచరణ ప్రణాళిక ఏమిటనేది తెలియజేయాలని మీద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, యుజిసి గుర్తింపు లేకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా చాలా బోగస్ స్టడీ సర్కిల్స్ హైదరాబాద్ నగరాన్ని కేంద్రంగా చేసుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. గతంలో పి.జి. కోర్సుల్లో వేరు, వేరు సబ్జెక్టులకు సంబంధించి యూనివర్సిటీల నుండి వచ్చి గుర్తింపు లేనటువంటి స్టడీ సర్కిళ్లను పెట్టి అందులో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్స్ కూడా ఇచ్చారు. ఇలాంటివి బోగస్ స్టడీ సర్కిళ్లు చాలా ఉన్నాయి. వాటిమీద ప్రభుత్వం ప్రత్యేకమైన నిఘా పెట్టాలని మీద్వారా ఉప ముఖ్యమంత్రిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నేను సభ్యుల ఆందోళనతోని ఏకీభవిస్తున్నాను. ప్రధానంగా హైదరాబాద్‌లో unauthorizedగా కొన్ని యూనివర్సిటీలు స్టడీ సర్కిళ్లు నడిపిస్తున్న మాట వాస్తవం. unauthorizedగా నడిపిస్తున్నటువంటి ఎనిమిది యూనివర్సిటీలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. అందులో ఒకటి – డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ–ఆగ్రా ఇది స్టేట్ యూనివర్సిటి. అలాగే సింగరేణి యూనివర్సిటీ, జేఎసి యూనివర్సిటీ షికోహాబాద్ ఇవి ప్రైవేటు యూనివర్సిటీలు. unauthorizedగా నడిపిస్తున్నటువంటి ఎనిమిది యూనివర్సిటీలు ఈ మూడు యూనివర్సిటీలకు సంబంధించినవిగా ప్రభుత్వం వద్ద సమాచారం ఉంది.

వీటిని రెగ్యులేట్ చేయాలంటే University Grants Commission వారు రెగ్యులేట్ చేయాలి. ప్రధానంగా వారు రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో మాత్రమే outside their jurisdiction స్టడీ సెంటర్స్ గానీ, ఇతర క్యాంప్ సెంటర్లు గానీ ఏర్పాటు చేసుకోడానికి అవకాశం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం మరియు యుజిసి అనుమతులు లేకుండా కొన్ని యూనివర్సిటీలు ఈరకంగా పనిచేస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని UGCతోని take up చేయడం జరిగింది. గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏదైనా చట్టం తెచ్చి ప్రభుత్వం రెగ్యులేట్ చేసే అవకాశం ఉన్నదా అనే విషయాన్ని ఇప్పటికే మేము పరిశీలిస్తున్నాము. Definitely we will regulate all such irregular institutions. మన తెలంగాణలో ఈ రకమైన స్టడీ సెంటర్లు ఏ రకంగానైతే un-authorizedగా నడుస్తున్నాయో, వాటిని రెగ్యులేట్ చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు జీరో అవర్. శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ప్రత్యేకమైన అంశాన్ని ప్రస్తావించాల్సిందిగా కోరుతున్నాను. సంబంధిత శాఖామాత్యులు విషయాన్ని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(A)

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیئرمین صاحب! گریٹر حیدرآباد میں ہورڈنگس کے بارے میں کافی discussion ہوا اور حکومت نے یہ فیصلہ کیا کہ جو غیر قانونی ہورڈنگس ہیں ان کو نکال دیا جائے گا اور اس پر ایکشن لیں گے۔ کیونکہ ہورڈنگس گر جانے سے کئی لوگوں کی جانوں کا نقصان ہو گیا یا بلڈنگس گر گئے۔ یہ چھوٹی چیز ہے اور دوسری چیز چیئرمین صاحب، ابھی ہم حال ہی میں دیکھ رہے ہیں ایک ہفتے سے کہ ہورڈنگس کے اوپر حکومت کے welfare schemes جیسا کہ مشن بھگیرتھ، مشن کاکتیہ اور Two Bedroom Houses کے ہورڈنگس لگے ہوئے ہیں۔ چیئرمین صاحب، ہورڈنگس لگا سکتے ہیں ہمیں اس پر کوئی اعتراض نہیں ہے لیکن سوال یہ اٹھ رہا ہے کہ ہورڈنگس کے اوپر sponsoring agencies کا نام نہیں ہے۔ Either Department لکھا ہوا ہوتا ہے یا پھر I&PR لکھا ہوا ہوتا ہے، کیونکہ حکومت کا ہو یا پھر I&PR کا ہو تو اس کا monogram ہوتا ہے Government of Telangana کا ہوتا ہے یہ Ministry of Information & Public Relations ہے یا پھر اگر کوئی پارٹی کا ہو تو ٹی آر ایس پارٹی یا کوئی اور سیاسی پارٹی کا لگاتے ہیں یا پھر اس کے پیچھے کوئی sponsor کرنے والے ایجنسیز ہوتے ہیں یا ایڈورٹائزنگ ہوتے ہیں اس کا ذکر ہوتا ہے۔ لیکن افسوس کی بات ہے کہ شہر حیدرآباد کے اندر کئی سو ہورڈنگس لگے گئے لیکن اس میں نام نہیں ہے کہ کون کس کا ہے۔ یہ بڑی پوچھنے والی بات ہے یہ criminal activities ہو سکتی ہیں کہ نام نہیں ہے مگر ہورڈنگس لگے ہوئے ہیں۔ یہ حکومت نے sponsor کیا یا کسی private party نے sponsor کیا یا پھر کسی ایجنسی نے کیا یا کسی سیاسی پارٹی نے کیا یہ میں دیکھنا ہوں کہ ایک serious matter ہے۔ اس طریقے سے اگر حکومت چوری سے I&PR Department سے ہٹ کر کرتے ہیں تو یہ ایک اچھی روایت نہیں ہے۔

ఇది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం తక్షణమే దీనిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నిబంధనల ప్రకారం ఏజెన్సీ గానీ, ప్రభుత్వం గానీ ఎవరైనా సరే అటువంటి బోర్డులు పెట్టినప్పుడు వారి పేరు కింద రాయాలి. తక్షణమే ఆ హోర్డింగ్స్ తొలగించాలి. లేదా వాటిమీద ఏజెన్సీ పేరు గానీ, ప్రభుత్వం కింద ఉన్నట్లైతే అదైనా మెన్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డి : అధ్యక్షా, ప్రత్యేక అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత మంత్రివర్యులకి తెలియజేస్తాను.

(B) శ్రీమతి ఆకుల లలిత : అధ్యక్షా, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిజామాబాద్ జిల్లాలో ఎంప్లాయ్‌మెంట్ ద్వారా 72మంది కారోబార్‌లు 1982లో నియమింపబడ్డారు. వారు మొదట రూ.200/- వేతనాలతో మొదలై ప్రస్తుతం రూ.5000/-వేతనంతో పని చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో వారిని పర్మనెంట్ చేయడం కొరకు అంగీకరించారు. కానీ సంబంధిత అధికారులు తగిన విధంగా స్పందించకపోవడం చాలా దురదృష్టకరంగా భావిస్తున్నాను.

Sri Raymond Peter, Principal Secretary, Revenue గారు ఎంప్లాయ్‌మెంట్ ద్వారా నియమింపబడిన వారి వివరాలు పంపించాలని తేది: 1.10.2015న లేఖ నెం.8055 ద్వారా డిపిఓ, నిజామాబాద్ గారిని కోరడం జరిగింది.

ప్రిన్సిపల్ సెక్రెటరీ లేఖకు సమాధానంగా పంచాయతీరాజ్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్, హైదరాబాద్, తెలంగాణ గారికి డిపిఓ, నిజామాబాద్ గారు తేది: 26.11.2015, లేఖ నెం.2063 ద్వారా 72మందితో కూడిన కారోబార్‌ల లిస్టు పంపించడం జరిగింది. ఈ లేఖకు స్పందించి Deputy Commissioner, PR&RD గారు Memo No.3908 ద్వారా 72మంది కారోబారుల సర్వీస్ వివరాలను పంపించాలని డిపిఓ, నిజామాబాద్ గారిని కోరారు.

72మంది కారోబార్లలో ఒకరు చనిపోగా ఇద్దరు, ముగ్గురు పదవీ విరమణకు దగ్గరగా ఉన్నారు.

ప్రభుత్వం జాప్యం చేయకుండా 72మంది కారోబార్‌లను ఖాళీలుగా ఉన్నటువంటి గ్రామ కార్యదర్శుల స్థానంలో గానీ, ఖాళీలుగా ఉన్నటువంటి బిల్ కలెక్టర్ స్థానాల్లో గానీ నియమించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డి : అధ్యక్షా, ప్రత్యేక అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత మంత్రివర్యులకి తెలియజేస్తాను.

(C) శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి: తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత పెంపుదలకై ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాక్షర భారతి అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నాము. సాక్షర భారతి కార్యక్రమంలో 18వేల మంది కోఆర్డినేటర్లు పని చేస్తున్నారు. ఆ 18వేల మందికి గత 14 నెలల నుండి ఒక్క పైసా కూడా వేతనం చెల్లించబడడం లేదు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం 80శాతం నిధులు చెల్లిస్తుంది.

తక్షణమే 18వేల మంది కోఆర్డినేటర్లకి వేతనాలు చెల్లించే ప్రయత్నం చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ప్రత్యేక అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

(D) శ్రీ పురాణం సతీష్‌కుమార్: ఆదివాసి గిరిజన గ్రామాలకు రక్షిత మంచినీరు అందించే పథకంలో భాగంగా 2010లో

Providing drinking water to 229 tribal habitations of Keremeri, Jainoor, Narnoor mandals of Adilabad District till now Komaram Bheem District. ఆ గిరిజన గ్రామాలకి మంచినీరు అందించడానికి రూ.68కోట్లు మంజూరు అయ్యాయి. ఎల్ అండ్ టి ఏజెన్సీ వారు ఆ కార్యక్రమాన్ని తీసుకొని ఆరు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. కానీ, ప్రభుత్వం గిరిజన గ్రామాలకు మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఆ కార్యక్రమాన్ని చేసినప్పటికీ, ఎల్ అండ్ టి ఏజెన్సీ వారు కేవలం 56 ఆవాస ప్రాంతాలకు మాత్రమే మంచినీటి సౌకర్యం అందించడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికే ఎల్ అండ్ టి వారికి రూ.60కోట్ల నిధులను విడుదల చేయడం జరిగింది.

229 ఆవాస ప్రాంతాలకి నీరిచ్చే ఈ కార్యక్రమం, మిగతా ఆవాస ప్రాంతాలకి నీరందించే కార్యక్రమ పనులు ఇంకా నత్తనడకనే నడుస్తున్నాయి. జిల్లా కలెక్టర్ గానీ, రాజకీయ నాయకులుగా మేము గానీ వారికి ఎన్నిసార్లు చెప్పినా కూడా వారి దగ్గర ఉలుకూ, పలుకూ లేదు.

ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి ఎల్ అండ్ టి ఏజెన్సీ మీద ప్రభుత్వం చర్యలు చేపడుతూ వారిని బ్లాక్ లిస్టులో పెడితే మిగతా వారికి కూడా కొంత భయం ఉంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఆవాస ప్రాంతాలకు మంజూరు చేసిన నిధులు రూ.68కోట్లు ప్రస్తుత ధరల ప్రకారం ఇప్పుడు రూ.85.20లక్షలకు పెరగడంతో రెండు విధాలుగా నష్టం జరుగుతోంది.

ఒకటి ఆర్థికంగా ప్రభుత్వానికి నష్టం జరిగితే, మరొకటి–ఆవాస ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. మంచినీటి సౌకర్యం లేకనే గిరిజన గ్రామాల్లో 80శాతం రోగాలు వస్తున్నాయి.

దయచేసి మిగతా ఆవాస ప్రాంతాలకు కూడా తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డి : అధ్యక్షా, ప్రత్యేక అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత మంత్రివర్యులకి తెలియజేస్తాను.

### 2. వాయిదా ప్రతిపాదన :

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు.... ఎస్సీ/ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో సుమారు రూ.7,800కోట్లు దుర్వినియోగం జరిగిన దానిపై సమగ్ర విచారణ జరిపించాలని మరియు బి.సి., మైనారిటీలకు కూడా సబ్‌ప్లాన్ చట్టం తీసుకు వచ్చే విషయమై చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

## III. PAPERS LAID ON THE TABLE

1. A copy of the Annual Report of Telangana State Public Service Commission for the period from 18-12-2014 to 31-03-2015, as required under Article 323(2) of the Constitution of India.

2. Copies of Notifications issued in G.O.Ms.No. 193, Revenue (DA-CMRF) Department dt. 19-08-2016 and G.O.Ms.No. 204, Revenue (DA-CMRF) Department dt. 22-09-2016 under the Telangana State Districts (Formation) Rules, 2016, as required under sub-section 2 of Section 4 of Districts (Formation) Act, 1974.

## IV. PAPER PLACED ON THE TABLE

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 30th December, 2016.

MR. CHAIRMAN: Now the House is adjourned for Tea Break for fifteen minutes.

(The House then adjourned at 11.32 a.m. for Tea Break for fifteen minutes)

**12.00 మ.** (తేనీటి విరామానంతరం సభ మధ్యాహ్నం 12.05 గంటలకు ప్రారంభమైనది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

## V. లఘు చర్చ

## తెలంగాణ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధిపై చర్చ (కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మన్ : అందరికీ నమస్కారం. తెలంగాణ రాష్ట్రంలో మత్స్య అభివృద్ధిపై జరుగుతున్న లఘు చర్చ మొన్న కూడా కొనసాగింది. అదే అంశం గురించి ఈరోజు గౌరవ మంత్రిగారు సమాధానమిస్తానని చెప్పారు. ఆ విషయం గురించి మొన్న ఎల్ఓపి గారి బదులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడారు. కాబట్టి ఎల్ఓపి గారు మాట్లాడాలనుకుంటే ఈరోజు మాట్లాడండి. మీ తరువాత మంత్రిగారు సమాధానమిస్తారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తమరు ఈ అంశం మీద మాట్లాడే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. తెలంగాణ ప్రభుత్వం చాలా చేప పిల్లలను పెద్ద ఎత్తున అన్ని రిజర్వాయర్లలో వేశామని అన్నారు. ఇది ప్రతి సంవత్సరం రొటీన్‌గా జరిగే కార్యక్రమం. దాంట్లో కొత్తదనం ఏమీ లేదు. కానీ మూడు, నాలుగు సంవత్సరాలుగా మేజర్, మైనర్ డ్యామ్‌లలో, సాధారణ చెరువులలో వర్షాలు ఎక్కువగా రావడంతో అన్ని చెరువులు నిండాయి. చేపల పెంపకం మీద బ్రతికే వాళ్లలో గంగపుత్ర, బెస్త, ముదిరాజ్ సంఘాల వారికి ఇదే జీవనాధారం.

నేను అడిగేదేమంటే, కొంతమంది ఫిషర్‌మెన్ అసోసియేషన్స్ వారు, ఎక్స్‌పోర్ట్స్ చేసే వారు కొన్ని సూచనలిచ్చారు. ఈరోజు మత్స్యశాఖ మంత్రి గారు గానీ, ఆ శాఖకు సంబంధించిన అధికారులు గానీ ఉంటే బాగుండేది. అక్కడ అసెంబ్లీలో కూడా దీని గురించే చర్చ కొనసాగుతోంది. కాబట్టి అక్కడ అసెంబ్లీలో, ఇక్కడ కౌన్సిల్‌లో ఒక్కటే అంశం గురించి చర్చ పెట్టకుండా ఉంటే బాగుండేది. కాబట్టి నేను మనవి చేసేదేమంటే, అక్కడ మైనారిటీ అంశం గురించి చర్చిస్తే, ఇక్కడ ఎస్సీ అంశం గురించి చర్చిస్తే క్లాష్ కాకుండా మంచి సలహాలు వస్తాయి. ఇది పెద్దల సభ కాబట్టి ఎటువంటి గొడవలు లేకుండా చర్చ జరుగుతుంది. అలా చేసినట్లయితే మంచి సలహాలు ప్రభుత్వానికి వెళతాయి.

ఈ ఫిషరీస్ మీద పెద్ద ఎత్తున కార్యక్రమం జరగడం వలన ప్రజలలో చాలా అనుమానాలు వస్తున్నాయి. వారు మొత్తం 8,000 చెరువుల్లో చేప పిల్లలను వేశామని అన్నారు. కానీ ఎంక్వైరీ చేస్తే 3,000 చెరువుల్లోనే వేశారని తెలిసింది. 8,000 చెరువుల్లో చేప పిల్లలను వేశామని కాంట్రాక్టర్ చెబుతున్నాడు. కానీ వాస్తవంగా అక్కడ 3,000 చెరువుల్లోనే చేప పిల్లలను వేయడం జరిగింది. చెరువుల్లో వాటిని వేసిన తరువాత లెక్కించడానికి అవకాశమే ఉండదు.

وہ کتنے بھی ہزار بول سکتا کہ ڈال دیا اس کے اندر

కాబట్టి చెరువులలో వాటిని వేసే ముందు దానికి సంబంధించిన సొసైటీ అధికారులు గాని, కాంట్రాక్టర్ గాని, ప్రభుత్వం గాని నిఘా వేసినట్లయితే బాగుండేది. డిపార్టుమెంట్ అనుమతితో చేప పిల్లలను వేసి వెళ్లిపోయారని చాలా మంది సొసైటీలకు తెలియదు. చేప పిల్లలను వేసేటప్పుడు సొసైటీ అధికారులకు కూడా సమాచారమిచ్చి వాటిని పంచే కార్యక్రమం చేసి ఉంటే ఇంకా బాగుండేది. ఇవ్వాళ మనం అన్ని చెరువుల్లో చేప పిల్లలను వేయడం జరిగింది.

గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఫిషర్‌మెన్ సొసైటీకి ఒక ట్యాంకు మీద రెండున్నర ఎకరాలలో చేపలు పట్టడానికి మాత్రమే పరిమితి ఉండేది. ఆ స్థాయిలో పంచుకుండేటి వారు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఒక ఎకరంలో మాత్రమే చేపలు పట్టడానికి పరిమితి ఇచ్చింది. కానీ మత్స్య కార్మికుల సంఘాల వారు ఏమని చెబుతున్నారంటే, గతంలో ఉన్న పాత జి.ఓ. ప్రకారంగానే రెండున్నర ఎకరాలలో చేపలు పట్టడానికి అవకాశమివ్వాలని కోరుతున్నారు.

రెండవది – మత్స్య కార్మికుల సంఘాలకు బోట్లు, తెప్పలు, వలల విషయంలో ఎంత సబ్సిడీ ఇస్తున్నారు? అన్నింటినీ ఉచితంగా ఇచ్చే సదుపాయాలు ఏమైనా ఉన్నాయా? అలాగే బోట్లకు డీజిల్ అవసరమవుతుంది కాబట్టి ఆ డీజిల్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎంత వరకు భరిస్తుంది? సొసైటీ ఎంతవరకు భరించాలి? వారు చేపలను పట్టిన రెండు, మూడు గంటలు అలాగే ఉంచితే వాసన వచ్చి అవి కుళ్లిపోయే ప్రమాదముంది. కాబట్టి అవి వాసన రాకుండా ఉండడానికి ఐస్ ప్లాంట్, వేరే రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి లారీలు తప్పనిసరిగా ఉండాలి.

(డిప్యూటి ఛైర్మన్ శ్రీ నేతి విద్యాసాగర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

ఎక్కువ శాతం మన చేపలు కోల్‌కత్తా, బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. మధ్య దళారులు ఏమి చేస్తున్నారంటే, సొసైటీలో అసలు చదువు, అనుభవం లేని వ్యక్తులతో మధ్య దళారులు చేపల వ్యాపారం చేస్తున్నారు. కాబట్టి మత్స్య పరిశ్రమ అభివృద్ధి చెందదు. అలాగే చేప పిల్లలు పెరిగిన తరువాత వాటిని ట్రాన్స్‌పోర్ట్ చేసే విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు? అదేవిధంగా గతంలో ఉమెన్ సొసైటీలకు స్కూటీలు ఇచ్చి, దానికి వెనుకాల ఒక బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బాక్స్‌లో వారు ఐసుతోపాటు చేపలు వేసి గ్రామాలకు, పట్టణాలలోని వీధులకు వెళ్లి అమ్మే విధంగా సౌకర్యాలు కల్పించడం జరిగింది. అలాంటి కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపడుతుందా? కేవలం ఇన్ని వేల చేపలు చెరువులలో వేశామనే పబ్లిసిటీ కంటే, అవి పెరిగిన తరువాత ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారనేది చెబితే బాగుంటుంది.

గతంలో కామారెడ్డి ప్రాంతం కూడా నిజామాబాదు జిల్లాలో ఉండేది. అక్కడ మత్స్య కార్మికులు చేపలను డాంబర్ రోడ్ల మీద, అంగడి బజారులలో అమ్ముకుంటున్నారు. వారికి చేపల మార్కెట్ గాని, ఐస్ బాక్స్ లేదా డీప్ ఫ్రిజ్ వంటి సౌకర్యాలు గాని కల్పించినట్లయితే బాగుంటుంది.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు చాలా తెలివైన వారు. నేను శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారితో

మాట్లాడుతూ, ఎల్‌ఓపి గారు ప్రతిపక్షంలో ఉండి మంచి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. చాలా డీటెయిల్డ్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నారు, స్టెప్ వైజ్‌గా ఏమేమి చేయాలని చెబుతున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ వారు ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండి, ఈ ప్రభుత్వం ఎప్పుడూ అధికారంలో ఉంటే ఈ రాష్ట్ర ప్రజలకు లాభం జరిగేటట్లుగా ఉంటుందని మాట్లాడడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ప్రతి మనిషికి కోరిక అనేది ఉంటుంది. వారి కోరిక వారి దేవునికి చెప్పుకోమనండి, మా కోరిక మా అల్లా దేవునికి చెప్పుకుంటాము. ఏదైనా చివరిగా భగవంతుడు, ప్రజలు నిర్ణయిస్తారు. గతంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలో 70 సంవత్సరాలు, ఉమ్మడి రాష్ట్రంలో 45 సంవత్సరాలు పరిపాలన చేశాము. మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను మత్స్యశాఖ మంత్రిగా ఉన్నాను. ఆ సమయంలో వారి క్యాబినెట్‌లో

ابھی آنے والے دنوں میں جو بھی ہوگا اگر Minorities Welfare ---

నేను చెప్పేదేమిటంటే,

میرے پاس تین مہینے تک Fisheries کا portfolio بھی تھا تو میں یہ کہوں گا کہ آنے والے دنوں میں بھی مچھلی بڑی ہو جانے کے بعد اس کو کیا ٹرانسپورٹ کرنا، sale کیا کرنا تو وہ دو تین گھنٹے ڈانبر پر رکھ کر بیچتا۔

కామారెడ్డి జిల్లాలో డాంబర్ రోడ్డు వేస్తున్నప్పుడు, చేపలను కొనుగోలు చేసే ప్రజలకు ఆ వాసన వల్ల ఇబ్బంది ఎదురౌతుంది.

నిజామాబాద్ జిల్లాలో రెవ్యూ మీటింగ్ 2014 సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగింది. ఆ సమయంలో వారు తరువాత రెవ్యూ మీటింగ్ జరిగినప్పుడు చేపల మార్కెట్ మొత్తం ఎయిర్ కండీషన్డ్‌తో ఉండాలని అన్నారు. అలా చేయడం వల్ల ఆ మార్కెట్‌లో ఉన్న చేపలు గాని, కూరగాయలు గాని త్వరగా కుళ్లిపోకుండా ఉంటాయి. వారు చెప్పి ఇప్పటికీ రెండు సంవత్సరాలు కావొస్తుంది. ఎక్కడా కూడా ఎయిర్ కండీషన్డ్ మార్కెట్‌గా చేయలేదు. కాబట్టి పట్టణాలలో, జిల్లా హెడ్ క్వార్టర్లలో ఉన్న చేపల మార్కెట్లలో

مارکٹ میں کہیں مرل کی مچھلی رہتی، کہیں white fish رہتی، کوئی پامپلیٹ فش کھانے والا رہتا، کوئی بام مچھلی کھانے والا رہتا۔ ایسا ایک ایک taste کا ایک ایک fish رہتا۔ تو وہاں پر اگر مختلف مچھلیاں رہیں گی، جیسے روو مچھلی رہتی۔ تو اس طریقہ سے ہمارے پاس سب لوگ مرل مچھلی بہت شوق سے کھاتے۔ میں روو مچھلی بہت شوق سے کھاتا ہوں کیونکہ وہ big tanks میں رہتی، وہ fresh water میں رہتی۔ اب ہمارے آندھرا کی طرف culture farm میں feeding کی ہوئی مچھلی رہتی۔ اس سے زیادہ تلنگانہ کی مچھلی اس لئے مزیدار رہتی کیونکہ وہ fresh water میں پلتی۔ تو میں یہ چاہتا ہوں کہ حکومت۔۔۔

తెలంగాణ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినందుకు అభినందిస్తున్నాను. నేను ఇంతకుముందు చెప్పినట్లు, చేప పిల్లలను పూర్తిగా చెరువులలో వేయలేదని, కోట్లాది కుంభకోణం జరిగిందని మా దగ్గర రిపోర్టులున్నాయి. వీటికి సంబంధించిన కాపీలు తమరికి పంపిస్తాను. కాబట్టి దానిమీద సమగ్ర ఎంక్వైరీ చేసి, కుంభకోణం చేసిన వారి మీద తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఎయిర్ కండీషన్డ్ చేపల మార్కెట్లను ఏర్పాటు చేసి, వాటిని వేరే రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి గాని ఐస్ ప్లాంట్లు, లారీ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, నేను ఇంతకుముందే ఈ అంశం గురించి మాట్లాడడం జరిగింది. దానికి అదనంగా చెప్పేదేమిటంటే, చేపల పెంపకం కార్యక్రమానికి రూ.17.00 కోట్లకు పైన బడ్జెట్‌లో ప్రవేశ పెట్టారు. ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతాలలో 20 చేప పిల్లలను వేసి, 100 చేప పిల్లలను వేశామని లెక్కలు చెబుతున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని సాయి శివ ఫిష్ సీడ్ ఫార్మ్, అలాగే కైకలూరు ప్రాంతంలోని శివ హ్యాచరీస్ వంటి ముగ్గురు, నలుగురు దీని వెనుక ఉండి ఈ కార్యక్రమాన్ని నడిపిస్తున్నారు. ఒక మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి గారు నిర్మల్ ప్రాంతంలో వీరిని పట్టుకోవడం జరిగింది.

ఒక అడిషనల్ డైరెక్టర్ స్థాయి అధికారి, వారి పేరు చెబితే రికార్డుల్లోకి వెళుతుంది. బాగుండదు, ఆయన మీద కూడా there are alleged remarks and alleged reports that he is colluded with the Fishermen Societies. ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరుగుతున్నప్పుడు, ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి సమగ్ర దర్యాప్తు చర్యలేంటి? అలాగే బ్లాక్‌లిస్టులో పెట్టినటువంటి ఏజెన్సీస్ పేరు మీద ప్రభుత్వం దగ్గర ఏమైన సమాచారం ఉందా? వారు మధ్యలో ఎక్కడికైనా వెళ్లి స్టే ఆర్డర్ నడిపిస్తున్నారా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మత్స్య పరిశ్రమను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే కార్యక్రమం. అదేవిధంగా చేపలుండే ఫీడ్ సెంటర్లు ముఖ్యమైనవి కాబట్టి వాటిని పెద్ద ఎత్తున తీసుకుంటున్న చర్యలేంటి? అలాగే ఆ ప్రాంతాలలో ఉన్న చేపలకు విషపూరిత పదార్థాలు వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

అదేవిధంగా రేడియోలో చికెన్, మటన్ ధరలు గురించి ఏవిధంగా అయితే ప్రకటన చేస్తారో, ఆ రకంగా చేపలకు కూడా రోజు వారీగా మార్కెట్లలో ఉండే చేపల ధరలు గురించి ప్రకటించినట్లయితే బాగుంటుంది. అలాగే 50, 60 సంవత్సరాలు దాటిన గంగపుత్ర,

ముదిరాజ్ వంటి కుల వృత్తుల వారికి పెన్షన్ ఇచ్చే విధంగా ఏమైనా ఆలోచన ఉందా? చివరగా ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారు సమగ్రంగా, ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేసినప్పుడు అలాంటి తప్పులు జరుగకుండా మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

12.20 మ. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో చెరువులన్నీ నీటితో నిండి కళకళలాడుతున్నాయి. చెరువులు చేపల పెంపకానికి అనుగుణంగా ఉన్నాయి, కాబట్టి, మత్స్యపరిశ్రమ అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాలలో ఉండే మత్స్యకారులకు ప్రోత్సాహం అందించాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మత్స్యకారుల సంఘాలలో కేవలం బెస్తవారే కాకుండా షెడ్యూల్డు కులాలకు సంబంధించిన వారు మరియు మహిళలు కూడా ఉన్నారు.

సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిగారు అన్నట్లు చేపల వల్ల ఎన్ని ఉపయోగాలున్నాయి, వాటిని తినడం వల్ల ఎంత ఆరోగ్యం ఉంటుందో వివరించారు. మా డిగ్రీ కళాశాలల్లో B.Sc (Fisheries), M.Sc (Fisheries) చదివినవారు ఉన్నారు. ఎవ్వరైతే ఈ కోర్సు చేసినవారు ఉన్నారో, వారికి కూడా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేటట్లుగా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, మత్స్యపరిశ్రమ అభివృద్ధిపై మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష సభ్యులు షబ్బీర్ అలీ గారు మాట్లాడిన తరువాత మధ్యాహ్నం అందరూ ఫిష్ కర్రీనే తింటారు ఎందుకంటే వారు చేప గురించి ఆ విధంగా వివరించారు. పెద్దలందరూ చాలా సూచనలు, సలహాలు ఇచ్చారు. It is the Cabinet's combined responsibility. ఆ బాధ్యతలో భాగంగానే శాసనసభ మరియు మండలిలో చర్చ జరుగుతుంది కాబట్టి, మీ అనుమతితో చర్చలో పాల్గొంటున్నాము.

రెండు రోజుల క్రితం మరియు ఈ రోజు జరిగిన చర్చలో మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిగారు, పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు, రజ్వీగారు, రామచంద్రరావు గారు, ఆకుల లలిత గారు, షబ్బీర్ అలీ గారు, పాతూరి సుధాకర్ రెడ్డి గారు మొదలగు వారందరూ మంచి సలహాలు ఇచ్చారు.

వ్యవసాయ రంగం తరువాత అతి ముఖ్యమైన రంగం మత్స్యరంగం. రాష్ట్రంలో సుమారుగా రిజర్వాయర్లు 74, మత్స్యశాఖ వారి ఆధీనంలో ఉన్న చెరువులు 4,324, గ్రామ పంచాయితీల క్రింద ఉన్న చెరువులు 19,476, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 23,874 చెరువులున్నాయి.

ఇంతకు ముందు LOP గారు మాట్లాడుతూ, ఇది ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమమే కదా! అని అన్నారు. 23,874 చెరువులలో వర్షాలు పడితే 5,62,000 హెక్టార్లలో నీళ్లు ఆగుతాయి. మైనర్ ఇరిగేషన్ వారి నివేదిక ప్రకారం చిన్న చెరువులలో అయితే ఒక హెక్టారుకు 2000 చేపలు వెయ్యాలి. మీడియం ఇరిగేషన్‌లో 1,000, మేజర్ ఇరిగేషన్‌లో అయితే 500 చేపలను వేయడం జరుగుతుంది. అన్ని చెరువులలో చేపలను పెంచడానికి సుమారుగా 40.39 కోట్ల చేప పిల్లలు కావాలి. రాష్ట్రంలో మత్స్యకారుల సహకార సంఘాలు 3,977 ఉన్నాయి. దీనిలో సుమారుగా 3.30 లక్షల మంది సభ్యులు ఉన్నారు.

నేను పోచారం అనే చిన్న గ్రామంలో పుట్టిన వాడిని. చెరువుల వ్యాపారంలో జరిగేటువంటి లోపాలు తెలిసిన వాడిని. 18 నెలలు మత్స్యశాఖ మంత్రిగా చేశాను. దానిలో జరిగే నష్టాలను లోతుగా అధ్యయనం చేసి, ఆ నివేదికను గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకువెళ్లడం జరిగింది. గతంలో ఉన్న 23,000 చెరువులు కొత్తగా నిర్మించినవి కావు. తరతరాల నుండి వస్తున్నవి.

అదేవిధంగా 2013 — 14వ సంవత్సరంలో వర్షాలు బాగా పడ్డాయి. కానీ, అప్పటి ప్రభుత్వం సబ్సిడీ మీద ఫిష్‌సీడ్ కోసం కేవలం కోటి రూపాయలను మాత్రమే కేటాయించింది. గతంలో ఒక యూనిట్ చెరువులో చేప పిల్లలను పెంచాలంటే, దానిలో సబ్సిడీ 50 శాతం అంటే రూ.12,500 ఇచ్చేవారు. చెరువు విస్తీర్ణం ఎంత ఉన్నా అదే విధంగా ఇచ్చేవారు. ఉన్న చెరువులన్నింటికి సబ్సిడీ ఇచ్చారా అంటే అదీ లేదు. గతంలో సంవత్సరానికి ఒక జిల్లాలోని 30 చెరువులకు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా 23,874 చెరువులలో సుమారుగా రూ.29.00 కోట్ల విలువ చేసే చేప పిల్లలను నూటికి నూరు శాతం సబ్సిడీతో ఇవ్వడం జరిగింది.

ఈ 2016-17వ సంవత్సరంలో 3,339 చెరువులలో రూ.29.00 కోట్ల విలువ చేసే చేప పిల్లలను వేయడం వలన అవి 9 నెలల తరువాత 83,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని, వాటిని కేజీ రూ.60/- ప్రకారం అమ్మితే మొత్తం రూ.600 కోట్లు వస్తాయని అంచనా వేయడం జరిగింది. ఇంత సంపదను గతంలో ఎవరు తిన్నారు? మధ్య దళారులు తిన్నారు అధ్యక్షా. రాష్ట్ర ప్రభుత్వం 23,874 చెరువులకు కావలసిన విత్తనాన్ని సరఫరా చేయకపోవడం వల్ల మధ్య దళారులు తయారైనారు. వారు చేప విత్తనాన్ని మత్స్యకారులకు ఇచ్చి,

దానితోపాటు కొంత నగదును కూడా ఇచ్చి అగ్రిమెంటు చేసుకోవడం జరుగుతుంది.

నేనే చేప విత్తనాన్ని సరఫరా చేస్తున్నాను కాబట్టి, చేప పెరిగిన తరువాత నాకే అమ్మాలనే విధంగా ఒప్పందం చేసుకుంటారు. గ్రామీణ ప్రాంతాలలో కేజీ రూ.15/-లకు కొనుగోలు చేసి, వాటిని హైదరాబాదు లేదా కలకత్తా మార్కెట్లలో కేజీ రూ.200/- లకు అమ్ముకొని లక్షలు, కోట్లు సంపాదిస్తున్నారు. ఈ మధ్య దళారులు ఉండకూడదని, వారు కష్టాలు పడుతుంటే చూడలేక మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం రూ.49.00 కోట్లను ఫిష్ సీడ్ కోసం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

ఎటువంటి అవకతవకలు జరగకుండా ఇరిగేషన్ అధికారులు, ఫిషరీస్ అధికారులు, జిల్లా కలెక్టర్ల ఆధర్వంలో జిల్లా స్థాయిలో ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఏ చెరువు ఎంత విస్తీర్ణంలో ఉంది అనేది లెక్కగట్టి పొరపాటు జరగకుండా ఎక్కువ విస్తీర్ణంలో తక్కువ చేపలు, తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ చేపలు వేయకుండా నిర్ణయం తీసుకున్నాము. రాష్ట్రంలో 28 సీడ్ ఫార్మ్స్ ఉన్నాయి. నేను మత్స్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకి వెళ్లి చూడటం జరిగింది. అక్కడ అన్నీ తుమ్మ చెట్లు మొలిచి ఉన్నాయి. తిరిగి సీడ్ ఫార్మ్స్‌ను బలోపేతం చేయడానికి రూ.38.00 కోట్లను కేటాయించడం జరిగింది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకి రూ.6.00 కోట్ల టెండర్స్‌ను పిలవడం జరిగింది. నిజాం సాగర్‌కు రూ.2.50 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. అలాగే కొన్ని టెండర్లను పిలవడం జరిగింది. ఏ జిల్లాకు, ఆ జిల్లాలలోనే ఫిష్ సీడ్‌ను తయారు చేసుకోవడానికి రూ.33.00 కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఆ ఉత్పత్తి కొరకు టెండర్లను పిలవడం జరిగింది. జాయింట్ కలెక్టర్ గారి ఆధర్వంలో టెండర్ కమిటీ ఉంటుంది.

2013-14వ సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లక్ష చేప పిల్లల ఉత్పత్తికి రూ.1,43,500, ఇప్పుడు రూ.81,400, కరీంనగర్‌కు గతంలో రూ.1,40,000 ఇప్పుడు రూ.90,000, ఖమ్మం జిల్లాకు రూ.1,35,000, ఈ సంవత్సరం రూ.76,000, మహబూబ్ నగర్ రూ.1,42,000, ఈ సంవత్సరం రూ.78,900. నల్గొండ జిల్లాలో గతంలో రూ.1,36,000, ఈ సంవత్సరం రూ. 63,000, రంగారెడ్డి జిల్లాలో గతంలో టెండర్ రూ.1,36,000, ఈ సంవత్సరం 63,000, నిజామాబాద్ రూ.1,43,000, ఈ సంవత్సరం రూ.90,000, రంగారెడ్డి రూ.1,40,000, ఈ సంవత్సరం రూ.72,000, వరంగల్ రూ.1,35,000, ఈ సంవత్సరం 90,000 ఈ విధంగా గతంలో టెండర్లకంటే ఈ సంవత్సరం తక్కువకే టెండర్లను పిలవడం జరిగింది. ఎక్కడా కూడా డబ్బును వృథా చేయలేదు.

చెప్పినన్ని చేపలు వేయకుండా తక్కువగా వేస్తారనే అనుమానం వచ్చింది. చేప పిల్లలను సక్రమంగా వేయడానికి ఒక కమిటీని వేయడం జరిగింది. మత్స్యశాఖాధికారి, గ్రామ విఆర్ఓ, గ్రామ సెక్రటరీ ఆ సొసైటీ సభ్యులుగా ఉంటారు. ఈ నలుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేసి, టెండర్ పాడిన వ్యక్తి చేప విత్తనం చెరువులో వేయడానికి వస్తే, ఆ నలుగురి సమక్షంలో వెయ్యమని ఆదేశాలివ్వడం జరిగింది.

**12.40 మ.** మన గౌరవ సభ్యులు ఒక విషయం అడిగారు. ఈ సంవత్సరం మంచి వర్షాలు కురవడంతో, చెరువులన్నీ పూర్తిగా నిండాయి. నేను, మత్స్య శాఖ మంత్రిగారు, గౌరవ శాసన సభ్యులు మరియు శాసన మండలి సభ్యులమంతా గ్రామాలకు వెళ్లడం జరిగింది. గత సంవత్సరం కూడా ఫిష్ సీడ్ వేసినప్పటికీ, చెరువులు అంతగా నిండలేదు. గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు చాలా మంది పాల్గొన్నారు రెండు లీటర్ల సైజులో ఉన్న ఒక బుట్టను ఏర్పాటు చేసి, దానితో చెరువులోని చేపలను ముంచుకోమన్నాము. అందులో ఉన్న నీళ్లన్నీ కారిపోయిన తరువాత, ఆ బుట్టలో ఎన్ని చేపలు మిగిలిపోయాయో లెక్కపెడతాము. ఆ చేప సైజు కూడా 8 ఎం.ఎం. నుండి 100 ఎం.ఎం. వరకు ఉంటుంది. చేపల లెక్కింపు ఏ విధంగా ఉంటుందంటే ఆ బుట్టలో రెండువేల చేపలు గనుక ఉన్నట్లయితే, లక్ష చేపలు పొయ్యాలంటే, 50 బుట్టలు పోస్తాము. 50,000 చేపలు పొయ్యాలంటే 25 బుట్టలు పోస్తాము. కమిటీ ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమం అంతా జరిగింది.

గతంలో ఎదురైనటువంటి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, కోట్లాది రూపాయల ఫిష్ సీడ్ మిస్ యూజ్ కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము. 100% సబ్సిడీ మీద ఉచితంగా ఫిష్ సీడ్ ఇస్తున్నాము కాబట్టి, కట్టుదిట్టమైన చర్యలన్నీ తీసుకున్నాము. ఎక్కడైనా ఒకటి, అరా లోపాలు జరిగినట్లయితే వాటిని గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా సవరించుకుందాము. ఇంత పెద్ద మొత్తంలో, ఇన్ని కోట్ల రూపాయల విలువ చేసే చేపలు వేసే కార్యక్రమం గతంలో ఎప్పుడూ జరగలేదని మనవి చేస్తున్నాను.

ఈ మధ్యకాలంలో నేను కలకత్తా టూర్ వెళ్లడం జరిగింది. అక్కడ ఫిషరీస్ అధికారులు చెప్పారు జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్‌లో కేజ్ కల్చర్ బాగా చేస్తున్నారు. చూడవలసిందిగా నన్ను కోరారు. నేను, గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు, మరియు ఎల్లారెడ్డి శాసన సభ్యులు శ్రీ రవీందర్ రెడ్డిగారు కలిసి జార్ఖండ్‌కి వెళ్లాము. చాలా బ్రహ్మాండమైనటువంటి ప్రాజెక్టు చేస్తున్నారు. అక్కడ చండియాల్ అనే రిజర్వాయర్ ఉంది. రాంచి నుండి వంద కిలోమీటర్ల దూరం ఉంటుంది. అక్కడ చెరువులో కేజ్ కల్చర్ చేస్తున్నారు. చేపలు

పట్టేవారికి చాలా మంచి ఆదాయం సమకూరుతుంది. నాలుగు మీటర్ల వెడల్పు, ఆరు మీటర్ల పొడవు, నాలుగు మీటర్ల లోతైన నీళ్లు మినిమం ఉండాలి. 96 క్యుబిక్ మీటర్ల విస్తీర్ణంలో వాళ్లు 6,000 చేపలు వేశారు. మామూలుగా అయితే చెరువులో ఒక హెక్టారుకి 2,000 చేపలు వేస్తాము. ఇక్కడ 24 Sq.Metersలో 6,000 చేపలు వేస్తున్నారు. మనం బ్రాయిలర్ కోడిని పెంచుకున్నట్లుగానే, రెండు పూటల దాణా వేస్తే, చేప చనిపోకుండా పెరుగుతుంది. ఉంటే కేవలం 1 శాతం డ్యామేజి ఉండొచ్చు. మనం ఒక తొమ్మిది, పది మాసాలు ఆగితే మనం వేసిన 6,000 చేపలు 6,000 టన్నుల చేపలు అవుతాయి.

కేజ్ కల్చర్ విధానం వల్ల చేకూరుతున్న ఈ ప్రయోజనాన్ని మేము గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, వారి అనుమతితో మన దగ్గర కూడా శ్రీకారం చుట్టాము. మహబూబ్ నగర్ జిల్లాలో కోయిల్‌సాగర్, కరీంనగర్‌లో లోయర్ మానేర్, ఖమ్మంలో పాలేరు, ఆదిలాబాద్‌లో కడెం, నిజామాబాద్‌లో అశోక్‌సాగర్ వంటి రిజర్వాయర్లలో ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేసాము. ఈ విషయంలో మేము రైతులు ఎవరినీ బలవంతం చేయలేదు. మేము కలకత్తా వెళ్లి వచ్చిన తరువాత, ప్రభుత్వ ఖర్చుతో ఒక 200 మంది మత్స్య సహకార సంఘ సభ్యులను, వారి నాయకులను అక్కడికి పంపించాము. వారు వెళ్లివచ్చిన తరువాత సార్ మీరు చెప్పింది చాలా బ్రహ్మాండంగా ఉంది. మాకు ఆదాయాలు పెరిగే మంచి పథకం ఇది. కాబట్టి మాకు అమలు చేయమని కోరితే, మొదటి సంవత్సరం ప్రయోగాత్మకంగా చేశాము. మొదట ఐదు రిజర్వాయర్లలో వేశాము. మంచి రిజల్ట్ వచ్చింది. ఫలితాలు బాగా ఉన్నందున, ఈ సంవత్సరం 100 యూనిట్లలో, 800 బాక్సులలో వేశాము. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఇందు కొరకు బడ్జెట్‌లో రూ.20 కోట్లను కేటాయించడం జరిగింది. దీనితో 800 కేజ్‌లు నిర్మిస్తున్నాము. ఆ ప్రాజెక్టు సమీప ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో అక్కడ ఉన్న ఫిషర్‌మెన్లకు ఉపాధి కలగడానికి ఈ కేజ్ కల్చర్‌ను ప్రోత్సహించడం జరిగింది.

ఈ పథకాన్ని గ్రాడ్యుయల్‌గా రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసే ఆలోచనలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. చేపలు రిజర్వాయర్‌లో వదలడం, వాటిని పెంచడం ఎంత ముఖ్యమో, వాటిని అమ్మడం కూడా అంతే ముఖ్యం. మన హైదరాబాద్ నగరంలో ఇప్పటికే NFDC ద్వారా రూ.10 కోట్లను మంజూరు చేయడం జరిగింది. GHMCకి నాలుగు చోట్ల ఔట్‌లెట్స్‌ను నిర్మించుకోవడానికి రూ.4.50 కోట్లు రిలీజ్ చేశాము. ఆ సెంటర్లు ఎక్కడంటే బేగంబజార్, కూకట్‌పల్లి, నాచారం మరియు దోమల్‌గూడా. నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు ఒక మనవి చేయదలచుకున్నాను. మీ మీ ప్రాంతాలలో గ్రామ పంచాయతీగాని, మున్సిపాలిటీగాని ఫిషరీస్ డిపార్టుమెంటుకి అవసరమైన భూమిని గనుక ఇప్పించినట్లయితే, రూ.7.50 లక్షలతో Fish Marketing Unitను నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. చేపలు పట్టినతరువాత వాటిని అమ్మకోవడం కూడా ముఖ్యం కాబట్టి, ప్రభుత్వం ఇందు కొరకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉంది. వెనకటి రోజుల్లో గ్రామల్లో చేపల బుట్టలను నెత్తిమీద పెట్టుకుని, చేపలో చేపలు అని అరుస్తూ, రోడ్లమీద తిరుగుతూ చేపలు అమ్ముకునే వారు. ఆడబిడ్డలు ఈ రోజున అంతా చదువుకున్నవారే ఉన్నారు. నెత్తిమీద చేపల బుట్టలు పెట్టుకుని, అమ్ముకోవడం వారికి అవమానకరం. కాబట్టి జిల్లా, మండల, మున్సిపల్ పరిధుల్లో మా ఫిషరీస్ డిపార్టుమెంటుకి స్థలం ఇప్పించినట్లయితే, ప్రభుత్వం ఔట్‌లెట్స్‌ను నిర్మించడానికి సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

మా నియోజకవర్గంలోనే అటవీ శాఖవారి పరిధిలో 500 గజాల భూమి ఉంటే, దానిని మేము తీసుకోవడం జరిగింది. బాన్సువాడ, నిజాంసాగర్, పిట్లం, ఎల్లారెడ్డి, వర్ని, కోటగిరి వంటి ప్రాంతాలకు ఇది మంచి సెంటరవుతుంది. రూ.62 లక్షలతో ఎస్టిమేషన్ తయారుచేయించాము. NFDB 40 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం చొప్పున రూ.62 లక్షలకు శాంక్షన్ తీసుకున్నాము. నేను, గౌరవ మత్స్యశాఖ మంత్రిగారితో కలిసి మొన్ననే శంకుస్థాపన కూడా చేశాను. కాబట్టి గౌరవ సభ్యులు మాకు అవసరమైన స్థలం చూపించినట్లయితే, ప్రభుత్వం మార్కెటింగ్ ఔట్‌లెట్స్‌ను నిర్మించడానికి సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే సాయంత్రానికి అమ్ముడు కాకుండా మిగిలిపోయిన చేపలు ఉంటాయి. వాటి రవాణా కొరకు four-wheel vehicles కొరకు మొదటిసారిగా 70 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఒక్కొక్క వెహికల్‌కు నాలుగు లక్షల రూపాయల వరకు ఇస్తున్నాము. ఇప్పటికే మా నిజామాబాద్ జిల్లాలో నా చేతులమీదుగా 40,50 వెహికిల్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే మహిళల కొరకు సబ్సిడీ మీద two-wheelers ఇస్తున్నాము. అంటే పట్టిన చేపలను అమ్మకోవడానికి వీలుగా చేపల విక్రయ కేంద్రాలు, అమ్మకం కాకుండా మిగిలిపోయిన చేపలు ఉంటే వాటిని జిల్లా కేంద్రాలు లేదా హైదరాబాదుకు రవాణా చేయడానికి వాహనాలు ఏర్పాటు చేస్తున్నాము. అలాగే ఐస్ బాక్సుల ఏర్పాటు గురించి అడిగారు. పెద్ద సెంటర్స్‌ని సెలెక్ట్ చేసినట్లయితే, అక్కడ ఐస్ ప్లాంటుని పెట్టుకోవచ్చు.

మిగిలిన చేపలను అక్కడ భద్రపరచి, తెల్లవారి అమ్ముకోవడానికి వీలుంటుంది. ఆ విధంగా మాకు స్థలాలను చూపించినట్లయితే కట్టుకోవడానికి షెడ్డు, నీళ్లు, క్లియరింగ్ డ్రైనేజి, ప్లస్ సెంటర్ పెద్దదయినట్లయితే అక్కడ ఐస్ ప్లాంట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ విధంగా రాష్ట్రంలో మత్స్యకారుల కోసం అనేక పథకాలు ఉన్నాయి. అన్నీ చాలా సక్సెస్‌ఫుల్‌గా జరుగుతున్నాయి. చేపల గురించి నేను బాగా స్టడీ చేశాను. ఎన్ని రకాల చేపలున్నాయంటే కొరమీను, బొచ్చ, కట్ల అనే రకరకాల చేపలుంటాయి. తెలంగాణలో ఉండే చేపల గురించి చెప్పాలంటే మిరిగాల, బంగారు తీగ, వెండి చేప, గడ్డి చేప అని ఉంటాయి. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకాన్ని ఇష్టపడతారు.

ఈ మధ్యన విజయవాడ నుండి ఒక సీడ్‌ను తీసుకువచ్చాము. దానిపేరు గిఫ్ట్ ఇలాపియా. అంటే కొరముట్ట టేస్ట్ ఉంటుంది. అందులో ఒకటే బోన్ ఉంటుంది. పెంకుమీద పెట్టి, కాల్చుకుని తింటారు. బాగా రుచిగా ఉంటుంది. ఇది కూడా కేజ్ కల్చర్‌లో పెరుగుతుంది. మా జిల్లా చేపల అమ్మకం కేంద్రంలో నేను, మా కలెక్టరుగారు కూడా ఈ రకం చేపను కొనుక్కుని వెళ్లడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మా చీఫ్ విప్ సుధాకర్‌రెడ్డిగారు నవ్వుతున్నారు. ఎందుకంటే ఆయన పక్క రాష్ట్రం పేరు తియ్యగానే లేస్తారు. మీరేమో చేపలను అక్కడ నుండి తీసుకువస్తున్నందుకు ఆయన నవ్వుతున్నారు. మేము ఏదన్నా మాట్లాడితే పక్క రాష్ట్రం పేరు ఎలా తీస్తారని లేస్తారు. మీరు ఇప్పుడు అక్కడ నుండి చేపనే తీసుకువచ్చామంటున్నారు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచుకోవడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. ఈ విషయంలో గతంలో చాలా నిర్లక్ష్యం జరిగిన మాట వాస్తవం. మనం కొత్త విషయాలను నేర్చుకోవడంలో తప్పులేదు. ప్రపంచంలో అన్నీ తెలిసిన వారెవరూ లేరు. ఇంకొక రకం చేప ఉంది. అది విలువైన చేప. మంచి చేప. దాని పేరు పండుగప్ప. అది మద్రాసులో దొరుకుతుంది. సముద్ర చేప అది. ఇది బ్రాకిష్ వాటర్‌లోనే పెరుగుతుంది. ఈ విధంగా చేపలను పెంచడంతో పాటు, వాటి అమ్మకం, రవాణా చేసుకోవడం కూడా చాలా ముఖ్యమైన అంశాలు. నా నియోజక వర్గంలో కలికిచెర్ల ఉంది. అక్కడ రైతులకు వెయ్యి ఎకరాలు ఉంది. అక్కడ మేము దాదాపు 1,14,000 చేప విత్తనం వేయడం జరిగింది. తూము ద్వారా పోగా, దాదాపు 1,00,000 చేపలు మిగులుతాయి. ఓపికతో వాటిని పెంచుకుంటే పది నెలల్లో అవి లక్షకిలోల చేపలవుతాయి. వాటిని కిలో రూ.50కి అమ్మితే రూ.50 లక్షలు, రూ.70కి అమ్మితే రూ.70 లక్షలు, రూ.100కి అమ్మితే కోటి రూపాయల ఆదాయం వస్తుంది. ఆ చెరువు క్రింద వ్యవసాయదారులకు ఖర్చులు పోయిన తరువాత కూడా, కోటి రూపాయలు మిగులుతాయి. చేప సంపద అంత విలువైనది. మన రాష్ట్రంలో ఇన్ని వేల చెరువులు మరియు రిజర్వాయర్లలో చేపల మీద ఆధారపడి బ్రతికేటటువంటి వారికి, గ్రామాలు వదిలిపెట్టి, పట్టణాలకు వలసలు పోకుండా ప్రభుత్వం ఈ విధంగా అనేక చర్యలు తీసుకుంటున్నది.

నేను మంత్రి పదవి చేపట్టిన ఆరో రోజున ఒక రోజు బోయిన్‌పల్లి ప్రాంతానికి వెళ్లాను. అక్కడ ఒక చోట 300 మంది హమాలీలు ఒక చెట్టు క్రింద కూర్చుని ఉన్నారు. మీది ఏ ఊరు అని నేను వారిని ప్రశ్నించాను. మాది కరీంనగర్ సార్, నిజామాబాద్ సార్, మెదక్ సార్, వరంగల్ సార్ అని చెప్పుకొచ్చారు. అక్కడ మీ వృత్తి ఏమిటయ్యా అని నేను వారిని అడిగాను. సార్ మేము చేపలు పట్టుకొని బ్రతికేవాళ్లం అని చెప్పారు. మరి కొంతమంది మేకలు కాసి బతికేవాళ్లం అని, గొర్రెలు కాసేవాళ్లం అని చెప్పారు. ఇక్కడికి ఎందుకొచ్చారని అడిగితే, అక్కడ మాకు పనులు లేవు సార్, మాకు సహకారం లేదు సార్ అని చెప్పారు. వృత్తి మీద ఆధారపడి బ్రతికేవాళ్లం, ఈ రోజు ఉపాధిని కోల్పోయామని చెప్పారు. అది విని చలించిపోయి, ఆ విషయం మన గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. వారు కూడా స్పందించారు. గ్రామాల్లో వారివారి పనులు వారు చేసుకునే వెసులుబాటు మనం కల్పిద్దాం. పట్టణాల నుండి తిరిగి గ్రామాలకు వలసలు పోయే విధంగా మనం చేద్దామని వారు చెప్పారు.

అందులో భాగంగానే నేడు మత్స్య శాఖకు ఇంత పెద్దమొత్తంలో నిధులు కేటాయించడం జరిగింది. వంద కోట్ల రూపాయలు ఎప్పుడూ, ఎవరూ కేటాయించలేదు. Fish seed, construction fish farms, providing vehicles, and construction of outlets on subsidy basis. అదే విధంగా గొర్రెల పెంపకం విషయంలో రూ.464 కోట్లను NCDC నుండి తీసుకువచ్చాము. గ్రామీణ ప్రాంతాలలో వారు సరైన విధంగా బ్రతికే అవకాశం లేకపోవడం వల్లనే నేడు ప్రజలు పొట్ట చేతపట్టుకుని, బస్తీలకు వలసలు వస్తున్నారు. అందుకే ప్రజలు మళ్లీ పల్లెలకు వెళ్లాలి. వ్యవసాయం చేసుకునేవాడు అక్కడ వ్యవసాయం చేసుకోవాలి. చేపలు పట్టుకునేవాడు చేపలు పట్టుకుని బ్రతకాలి. మేకలు కాసేవాడు మేకలు కాయాలి, గొర్రెలు, బర్రెలు కాసేవాడు వాటిని కాసుకోవాలి. ఈ విధంగా ఆ వృత్తులవారందరికీ గ్రామీణ ప్రాంతాలలో వారికి కావలసిన వృత్తి సౌకర్యాలు ఏర్పాటు చేయడమే ఈ ప్రభుత్వం

యొక్క లక్ష్యం. అప్పుడే పట్టణ ప్రాంతాలలో రద్దీ తగ్గుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సుఖంగా బ్రతకడం కొరకు గౌరవ ముఖ్యమంత్రిగారు వారికి భారీ ఎత్తున సబ్సిడీలు ప్రకటించి, అందుకు అవసరమైన విధంగా పథకాలను రూపొందిస్తున్నారు. ఈ విధంగా గ్రామీణుల పట్ల శ్రద్ధ కనబరుస్తున్న ప్రభుత్వం భారతదేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వం ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం అని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మంత్రిగారు రెండు సంవత్సరాలు మత్స్య శాఖ మంత్రిగా కూడా పనిచేసారు కాబట్టి, ఆ అనుభవంతో చాలా విషయాల్లో మంచి క్లారిఫికేషన్ ఇచ్చారు. వారు ఏమి చెప్పారంటే ఒక 500 గజాల స్థలాన్ని ఇచ్చినట్లయితే Fishing Outletsను ఏర్పాటు చేస్తామంటున్నారు. మంచిదే. చెయ్యండి. కాని నేను ఏమంటున్నానంటే ఇంతకుముందు ఏర్పాటు చేసిన కేంద్రాలు చాలామటుకు మూతపడి ఉన్నాయి. బేగంబజార్‌లో Wholesale Fishing Market ఎప్పటినుండో ఉంది. ట్యాంక్‌బండ్‌లో ఒకటి, బంజారాహిల్స్ రోడ్ నెం.10లో కూడా ఒకటి ఉంది. ఇప్పుడు దాని ఎదురుగా ఏవో షాపులు వచ్చాయి. Fishing shop అనేదే అక్కడ కనిపించకుండా పోయాయి. దాని ఇనాగ్యురేషన్ నేనే చేశాను కాబట్టి, ఈ విషయం నాకు తెలుసు. కాబట్టి ఇప్పటికే ఏర్పాటై ఉన్న సెంటర్స్‌ను జాగ్రత్త చెయ్యండి. వాటిని అప్‌డేట్ చెయ్యండి. అవసరమైతే వాటిని రీ-మోడల్ చెయ్యండి. కామారెడ్డిలో కూడా ఫిష్ మార్కెట్ ఉంది. దాన్ని కూడా ఆధునీకరించవలసి ఉంది.

1.00 మ. కామారెడ్డిలో ఒక మార్కెటుంది, అక్కడ నాలుగు షాపులు చేపలు అమ్మడానికి గతంలో మేము కేటాయించాం, అయితే షాపుల్లో పెట్టుకొని అమ్ముకుండా రోడ్డు మీద అమ్ముకుంటున్నారు. ఆవిధంగా రోడ్డు మీద అమ్ముకుండా, షాపుల్లో ఎయిర్‌కండిషనింగ్ ఏర్పాటు చేసి అక్కడే అమ్మేలా చేద్దామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే ఏ డిపార్టుమెంటు నుంచి ఈపనులు చేస్తారో చెప్పలేదు, ఫిషరీస్ డిపార్టుమెంటు నుంచి చేస్తారా లేక ఇంకొక డిపార్టుమెంటు నుంచి చేస్తారా అన్నది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఉన్న మార్కెట్లను/షాపులను డెవలప్ చేస్తూనే కొత్త మార్కెట్లు, షాపులను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, నేను లేవనెత్తిన అంశాలకు సమాధానం రాలేదు. కైకలూరుకి చెందిన మూడు ఫర్మ్‌ల గురించి చెప్పాను, అవి బ్లాక్‌లిస్టులో ఉన్నాయా లేదా? తెలంగాణ ఫిష్‌సీడ్ సప్లైలో ఈ మూడు మేజర్ కంపెనీలుగా ఉన్నాయి. కొత్త రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో వేరే వాళ్లకి అవకాశం లేకుండా రాష్ట్రంలోని కంపెనీలకే ఫిష్ సీడ్‌ను సప్లై చేసే అవకాశం కల్పించాలి. శివసాయి ఫిష్ సీడ్స్, శివ హేచరీస్... ఈ కంపెనీల నేపథ్యం ఏమిటి? ఫిష్‌సీడ్ లెక్కలకు సంబంధించి సమగ్ర దర్యాప్తుకు ఏదైనా విజిలెన్స్ ఎంక్వైరీ వేస్తారా? మెకానిజం ఉందా? ఏదో లక్షల, కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వేశామని చెప్పడం కాదు, ఒక సైంటిఫిక్ మెకానిజాన్ని ఎవాల్వ్ చేసే ఆలోచన ఏదైనా ఉందా? ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎస్టాబ్లిష్ చేసి ఆ క్రెడిట్ మీరే తీసుకోండి, మేము అందరమూ కూడా అభినందిస్తున్నాం. మేము అడిగిన వీటన్నింటి మీద రిప్లై లేదు. గంగపుత్రులకు పెన్షన్ ఇచ్చే అవకాశం , ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉందా? భద్రతకి సంబంధించిన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి, ఎందుకంటే వీళ్లంతా ఎక్కడికో వెళ్లి ప్రమాదకరమైన పరిస్థితుల్లో చేపలు పడుతుంటారు కాబట్టి ఈ మూడు, నాలుగు అంశాలకు సంబంధించి సమాధానం చెప్పాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: There is an oldest market in Begum Bazar which is making a huge turnover every year and a large number of business people including general public will be visiting that market day in and day out. But, this market lacks minimum basic facilities which will be useful to the visiting business people as well as the general public. It is very much within the GHMC limits, as such the Government should focus on it. Further, there is one more market i.e. Musheerabad Market wherein thousands of people will make their daily livelihood and this market has got a considerable potentiality for development of aqua culture for which there is a big demand from this market to the European countries. Even the State of Andhra Pradesh is doing big business in this field of activity, as such I request the Government of Telangana to encourage this business.

صاحب، اس کو آج develop کرنے کی بہت زیادہ ضرورت ہے۔

اس کو اگر اچھے سے hygenic بنایا جائے، اس کو maintain کیا جائے۔۔۔

Before I conclude, I request the Hon'ble Minister to inform us as to what steps have been taken by the Government in this regard.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ యల్ఓపి గారు మాట్లాడుతూ కొన్ని సలహాలు ఇచ్చారు. ఆల్‌రెడీ హైదరాబాదు నగరంలో ఈ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆరు రీటెయిల్ మార్కెట్లు మరియు నాలుగు సంచార మార్కెట్లు పని చేస్తున్నాయి, అవి ఇంకా అవసరం ఉంది, వాటి సంఖ్య పెంచవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం తప్పకుండా ఆవిషయాన్ని పరిశీలిస్తుంది. కామారెడ్డితోబాటు యన్‌యఫ్‌డిబి ద్వారా హోల్‌సేల్ ఫిషింగ్ మార్కెట్ కమ్ రీటెయిల్ మార్కెట్ విత్ ఐస్ ప్లాంట్‌ని కరీంనగర్‌లో కూడా శాంక్షన్ చేశాం. దాదాపు పూర్తి అయిపోయింది, ఫంక్షన్‌లోకి వచ్చి ఉండవచ్చు. మంచి కండిషన్‌లో, వాతావరణంలో చేపలు అమ్మాలి. ఏ డాక్టర్ దగ్గరికి వెళ్లినా... ఆరోగ్య రీత్యా చేపలు తినండి, చేపలు ఆరోగ్యానికి మంచివని చెబుతున్నారు. రజ్వీగారు మాట్లాడుతూ, మంచి/పరిశుభ్రమైన వాతావరణంలో చేపల అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల పథకం తదితర ప్రాజెక్టులు పూర్తి అవుతాయి కాబట్టి 365 రోజులూ ఫ్రెష్ వాటర్ లభ్యంగా ఉంటుంది, చేపల వృత్తి కూడా పెరుగుతుంది. చేపల క్వాంటిటీ కూడా పెరుగుతుంది. దానికి సమానంగా కావలసిన అవుట్‌లెట్లు, సెల్లింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసి అవి పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. తప్పని సరిగా జిల్లా కేంద్రాలలో దశల వారీగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసినట్లుగా హోల్‌సేల్ ఫిషింగ్ మార్కెట్ కమ్ రీటెయిల్ మార్కెట్ విత్ ఐస్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఆ మార్కెట్లకు అవసరమైన స్థలాలను సేకరిద్దాం. వాటిని గ్రాడ్యువల్‌గా కట్టుకుందాం.

గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఫిష్‌సీడ్ ఫర్మ్‌లను బ్లాక్ లిస్టులో పెట్టారా అని అడిగారు. వాళ్లు కోర్టుకెళ్లి క్లియరెన్సు తెచ్చుకొని మళ్లీ ఆక్షన్‌లో పార్టిసిపేట్ చేశారు. ఇంత పెద్ద కార్యక్రమం జరుగుతున్నపుడు ఎక్కడైనా అవకతవకలు జరిగితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఎటువంటి అవకతవకలను ఈ ప్రభుత్వం సహించే ప్రసక్తే లేదు, అవి ఏ స్థాయిలో జరిగినా. అటువంటి పరిస్థితులు వచ్చినపుడు చర్యలు తీసుకుంటాం. ఇది వరకు కూడా చెప్పాను, 2013-14లో ఏ ధర వచ్చింది, 2016-17లో ఏ ధర వచ్చిందో నేను చదివి వినిపించాను జిల్లాల వారీగా అంటే [illegible]

جناب رضوی صاحب نے کہا کہ اچھی مچھلیوں کو یہاں پر دینا چاہئے۔ یہ بہت ضروری ہے کیونکہ موسی ندی کی مچھلیاں اگر کھائے تو بیماری آتی ہے لوگوں کو ڈر ہے۔ آپ نے جو suggestion دیا اور آج بھی suggestion دیا۔ یہ ضروری ہے۔ اور حیدرآباد کے اندر اچھے پانی پر اچھے تالابوں میں ان مچھلیوں کو پالے جیسا حکومت ایکشن لے گی۔ اور اچھی قسم کی مچھلیاں یہاں کے لوگوں کو سپلائی کرنے کا حکومت بندوبست کرے گی۔

ఈ విధంగా మంచి చేపలు మంచి వాతావరణంలో పెంచాలి, మంచి వాతావరణంలో అమ్మాలన్నదే ప్రధాన లక్ష్యం. తప్పని సరిగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. హైదరాబాదు నగరంలో చేపలమ్మే మహిళలున్నారు. వారు నాదగ్గరకు వచ్చారు, వారందరికీ శిక్షణ ఇప్పించాం. వాళ్లకు చెప్పాను, అమ్మా మీరు మీ లోకల్ కార్పోరేటర్‌ను రిక్వెస్ట్ చేసి స్థలాన్ని తీసుకోండి, అక్కడ చేపల అమ్మకానికి అవుట్‌లెట్లు కట్టించి ఇస్తామని చెప్పాను. నగరంలో ఆడవాళ్లు నెత్తిన చేపల బుట్టలు పెట్టుకొని తిరుగుతూ అమ్ముకుంటున్నారు. ఇక్కడ పోలీసుల బాధ, ట్రాఫిక్ బాధ, ఇప్పటికి కూడా గౌరవ మేయర్ గారికి, గౌరవ శాసనసభ్యులు/శాసన పరిషత్ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీ మీ ప్రాంతాలలో స్థలాలు లభ్యంగా ఉంటే ఐడెంటిఫై చేసి ఇవ్వండి. వీలైనంత మంచి వాతావరణంలో చేపలను అమ్మాలి, అమ్మేవారికి, తినే వారికి పరిశుభ్రంగా ఉండేలా ఈ అవుట్‌లెట్లను కడుతున్నాం. గౌరవ సభ్యులు ఆ స్థలాలను ఉచితంగా ఇచ్చినట్లయితే ఆ అవుట్‌లెట్లను కట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గౌరవ సభ్యులందరూ మంచి సూచనలు, సలహాలు ఇచ్చారు, వారందరికీ ధన్యవాదాలు.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: బుధవారం ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం అవడానికి సభను వాయిదా వేయడమైంది.

(Then the House adjourned at 1.08 PM to meet again on Wednesday, 4th January, 2017 at 10.00 AM)

☺☺☺

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Council and Printed
at the Assembly Press, Public Gardens, Hyderabad.”